




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :137 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ సోమవారం 20 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :137 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 20 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*










# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :137 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 20 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :137 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 20 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తాం

- ఏపీలో అమిత్ షా పర్యటన
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు
- ఎన్ఐడీఎం ప్రాంగణానికి ప్రారంభోత్సవం
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని అన్నారు. ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ.27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు.

ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

### అమిత్ షా పనితీరు చూస్తే కొన్నిసార్లు
## అసూయ కలుగుతుంది

- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- హాజరైన అమిత్ షా, చంద్రబాబు తదితరులు
- అమిత్ షా అన్ని అంశాల్లో వినూత్నంగా ఆలోచిస్తారన్న చంద్రబాబు
- కేంద్రం నుంచి మరింత సహకారం కోరుతున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. అన్ని అంశాల్లోనూ అమిత్ షా వినూత్నంగా ఆలోచిస్తారని, ఏపీ పునర్ నిర్మాణం విషయంలోనూ కొత్తగా ఆలోచించాలని అమిత్ షా సూచించారని వెల్లడించారు.

వివరాలు 11లో..

### టీటీడీకి రూ.6 కోట్ల భారీ విరాళం అందించిన చెన్నై భక్తుడు



- తిరుమల వెంకన్నకు భారీ విరాళం
- విరాళం చెక్కులను టీటీడీ అదనపు ఈవోకు అందించిన వర్ధమాన్ జైన్
- ఎస్వీబీసీకి రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టుకు రూ.1 కోటి విరాళం

పెన్ పవర్ డెస్క్:కలియుగ ప్రత్యక్ష దైవం, భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి భారీ విరాళం

వివరాలు 11లో..

### నారా లోకేశ్ ఎందుకు డిప్యూటీ సీఎం కాకూడదు?: పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

- లోకేశ్ ఉప ముఖ్యమంత్రి కావాలంటూ డిమాండ్లు
- బాహాటంగా గళం విప్పుతున్న టీడీపీ సీనియర్లు
- లోకేశ్ కు ఏం తక్కువన్న వర్మ
- టీడీపీకి లోకేశ్ వెన్నెముక అని వెల్లడి
- కార్యకర్తల మనోభావాలను గౌరవించడంలో తప్పులేదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ డిప్యూటీ సీఎం కావాలంటూ కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున డిమాండ్లు

వివరాలు 11లో..

### ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు



- ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న పవన్
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి
- మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు

వివరాలు 11లో..

### నా కుమారుడికి మరణశిక్షే సరైనది: ఆర్జీ కర్ ఘటన దోషి సంజయ్ రాయ్ తల్లి

- గతేడాది కోల్ కతా ఆర్జీ కర్ ఆసుపత్రిలో దారుణం
- ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం
- నిందితుడు సంజయ్ రాయ్ ని దోషిగా తేల్చిన కోర్టు
- శిక్ష ఖరారు చేయనున్న న్యాయస్థానం
- అతడికి మరణశిక్ష విధించినా అభ్యంతరం చెప్పబోమన్న తల్లి



పెన్ పవర్ డెస్క్:ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచార ఘటనలో నిందితుడు సంజయ్ రాయ్ ని కోల్ కతా కోర్టు దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే.

వివరాలు 11లో..

### ఏపీ బీజేపీ నేతలతో అమిత్ షా భేటీ... తిరుమల తొక్కిసలాట ఘటన సహా పలు అంశాలపై చర్చ



- దాదాపు గంటన్నర పాటు జరిగిన సమావేశం
- హైందవ శంఖారావం సభ విజయం పట్ల అభినందనలు
- ఏపీకి కేంద్రం చేస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించాలని సూచన

వివరాలు 11లో..

పెన్ పవర్ డెస్క్:తిరుమల తొక్కిసలాట ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చింది. విజయవాడ నగరంలోని నోవాటెల్ హోటల్లో ఏపీ బీజేపీ నేతలతో అమిత్ షా సమావేశమయ్యారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. వివిధ అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. 'హైందవ శంఖారావం' సభ విజయం పట్ల పార్టీ, విశ్వహిందూ పరిషత్ నేతలకు అమిత్ షా అభినందనలు తెలిపారు. పార్టీ నేతలకు అమిత్ షా దిశానిర్దేశనం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందుతున్న సాయాన్ని, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హితవు పలికారు.

### సైఫ్ అలిఖాన్‌పై దాడి కేసు.. నిందితుడికి ఐదు రోజుల కస్టడీ



పెన్ పవర్ డెస్క్:యాక్టర్ సైఫ్ అలీఖాన్ పై దాడి కేసులో నిందితుడికి ఐదు రోజుల పోలీస్ కస్టడి విధించింది కోర్టు. ముంబైలోని బాంద్రా నివాసంలో సైఫ్ అలీఖాన్ పై కత్తితో దాడి చేసింది నిందితుడు బంగ్లాదేశ్ కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ గా గుర్తించారు. కేసు విచారణ చేపట్టిన కోర్టు.. సైఫ్ అలీఖాన్ పై దాడి వెనక అంతర్జాతీయ కుట్ర ఉండే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. నిందితుడు బంగ్లాదేశ్ పౌరుడు.. అంతర్జాతీయ కుట్ర లేదనేది చెప్పలేం.. విచారణ అధికారికి సమయం ఇవ్వాలి.. నిందితుడు మహ్మద్ ఐదు రోజుల కస్టడీకి

వివరాలు 11లో..

### లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న సోమిరెడ్డి

- శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనకు మద్దతిచ్చిన సీనియర్ నేత
- డిప్యూటీ సీఎం పదవికి లోకేశ్ వంద శాతం అర్హుడని వ్యాఖ్య
- టీడీపీ కేడర్ తో పాటు ఏపీ ప్రజానీకం ఆయనకు జైకొడుతోందన్న సోమిరెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను ఉపముఖ్యమంత్రిగా చేయాలని టీడీపీలో పలువురు సీనియర్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి తొలుత లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని ప్రతిపాదించారు.

వివరాలు 11లో..

### ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్



- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- ఎన్ఐడీఎం భవనాలకు ప్రారంభోత్సవం

పెన్ పవర్ డెస్క్:ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి సీఎం చంద్రబాబు కూడా పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్డీఆర్ఎఫ్ సేవలను కొనియాడారు. వరదలు,

వివరాలు 11లో..

### జనవరి 27 నుంచి తెలంగాణ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్



పెన్ పవర్ డెస్క్: తెలంగాణ జిల్లాల అండర్-17 టీ20 క్రికెట్ టోర్నమెంట్ జనవరి 27 నుంచి ప్రారంభం కానుంది. హైదర్‌గూడలో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్నారై డాక్టర్ నాథ రమణ మూర్తి గోకుల, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రముఖ అంకాలజిస్ట్, ఎన్నారై డాక్టర్ సతీశ్ కత్తుల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సతీశ్ కత్తుల .. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చెందాలన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణతో ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రానుండటం అభినందనీయమన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి 9 జిల్లాలు సహా టీడీసీఏ ఎలెవన్ జట్లు పోటీపడుతున్నాయని

వివరాలు 11లో..

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19:**ఆలమూరు మండలంలోని చెముడులంక శ్రీ తిర్నాతి సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేశారు. 1990-1991 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న వారందరూ 34 ఏళ్ల తర్వాత కలిశారు. ముందుగా అప్పట్లో వీరికి చదువులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. చదువుకున్న పాఠశాల ఆవరణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సభ్యులతో సందడి చేసి అప్పటి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికి ఒకరు ఆప్యాయతగా పలకరించుకుని చలోక్తులు విసురుకున్నారు. వారిలో పేదరికంలో ఉన్న మిత్రులకు చేయవలసిన సహాయాలపై వారు చర్చించుకున్నారు. దీనికి కృషి చేసిన సుంకర సత్యనారాయణ, ఏవీవీ,గంగిశెట్టి దొరబాబు,గ్రంధి ముత్యాలరావు, పాలూరు వెంకటరమణ, వెత్సా శంకర్, గెద్దాడ గోవిందులను తోటి విద్యార్థులు అభినందించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# మంత్రి సుభాష్ ఆపన్న హస్తం



**కాజులూరు, పెన్ పవర్ జనవరి 19:**మనం సంతోషంలో ఉన్నప్పుడు అందరూ వస్తారు.. అదే కష్టంలో ఉంటే.. ఐనవారు కూడా పరాయివాళ్ళు అయ్యే కాలం ఇది.. ఇది జగమెరిగిన సత్యం. కానీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాత్రం ఎవరికి కష్టమొచ్చినా.. బాధ వచ్చిన మీకు అండగా నేనున్నా అంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆర్థిక సహాయం చేస్తూ పలు కుటుంబాలకు భరోసా గా నిలుస్తున్నారు. మంత్రి సుభాష్ దాతృత్వం కోసం ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకు తోచిన సహాయం అందిస్తూ మనోధైర్యం కల్పిస్తున్నారు. నియోజవర్గం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తనదైనశైలిలో ముందుకు సాగుతున్నారు.కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెల్ల గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన యార్లగడ్డ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు .అదే గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కూనపరెడ్డి వరలక్ష్మి, టి.మంగలక్ష్మి కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, తదితరులతో కలిసి పరామర్శించారు.ఆయన బిజీ కార్యక్రమాలు ఉన్నప్పటికీ తన సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ.. ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి చేస్తున్న కార్యక్రమాలు గ్రామాల్లో ప్రజలు గుర్తించడం విశేషం .

## పూడ్చిన నెలరోజుల్లోనే మళ్లీ గుంతలు పడ్డ కాకినాడ రోడ్డు





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతీ రహదారిని సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులుగా మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీని దృష్ట్యా ప్రతీ నియోజకవర్గంలో గుంతలుగా ఏర్పడిన రహదారులను మరమ్మతులు చేసేందుకు ఎమ్మెల్యేలు సైతం పార పట్టి గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అయితే సంక్రాంతికి గుంతలు ఏర్పడ్డ ప్రతీ రహదారిని పూడ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ప్రజలు కూడా చాలా సంతోషించారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైపోయిన రహదారుల వ్యవస్థను కూటమి ప్రభుత్వం వెంటనే గాడిలో పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంది. కాని కొన్ని చోట్ల అది నామమాత్రంగానే అమలైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి ఉదాహరణ జగ్గంపేట నుంచి కాకినాడ వెళ్లే ప్రధాన రహదారి గుంతలు మయంగా మారింది. ఈరహదారిపై గుంతలు పూడ్చినప్పటికీ కొన్ని రోజులకే మళ్లీ గుంతలు పడడంతో ప్రజలు విమర్శలు చేస్తున్నారు. "గుంతలు పూడ్చే కార్యక్రమం ఎక్కడైతే మొదలుపెట్టారో అక్కడే మళ్లీ రోడ్డు గుంతలు పడడం దీనికి కొసమెరుపు". ఇది అధికారుల అలసత్వమో లేదా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో అర్థకావడంలేదని స్థానికులు మాట్లాకుంటున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా పక్కన పెడితే ప్రస్తుతం ఈ గుంతలు పడ్డ చోట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. రాత్రి సమయాల్లో అయితే మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ గుంతలు పూడ్చాలని స్థానిక ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

# అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** జగ్గంపేట నుంచి కాకినాడ వెళ్లే రహదారిలో ఎస్ఆర్ పెట్రోల్ బంక్ వద్ద ఎర్ర పూల వృక్షం ఉంది. అయితే ఈ వృక్షం ఉగాది వెళ్లాక ఎర్రని పూలతో చూపరులను ఆకట్టుకుంటుంది. వృక్షం నిండా ఎర్రని పువ్వులు పూసి చూడ్డానికి ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంటుంది. అటుగా వెళ్లే ప్రయాణీకులు ఇక్కడ ఆగి ఫోటోలు దిగుతుంటారు. అయితే ప్రస్తుతం ఈ చలికాలంలో ఈ వృక్షం ఎండిపోయినట్లు కళావిహీనంగా కనిపిస్తుంది. దీని దృష్ట్యా కాలాల బట్టి వృక్షాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయనేది అర్థమవుతుంది. ఈ పై ఫోటోలు రెండూ చూస్తే ఈ రెండూ ఒకే చోటేనా అని అనిపించకమానదు.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, అధికార ప్రతినిధి






**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 19 :**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిజం పనిచేస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ లు అన్నారు. ఆదివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెన్ పవర్ సీనియర్ పాత్రికేయులు బొంతు రామారావు ఆధ్వర్యంలో పెన్ పవర్ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే బాలరాజు ఆవిష్కరించారు. అదేవిధంగా జీలుగుమిల్లిలో గడ్డమణుగు రవికుమార్ నివాసం వద్ద పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిని పరిష్కరించడంలో జర్నలిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిజాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి నాయకులు కొండపల్లి ప్రసాదు, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు రేవా బి ఎజ్రా శాస్త్రి పెన్ పవర్ నూతన క్యాలెండర్ పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎన్ అప్పారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిర్రి శ్రీను, కోల మధు, ఉలవల శివ, జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట కైలాస భూమిని అతి త్వరలోనే అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి19:**కొత్తపేట కైలాస భూమిని అతి త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.కైలా భూమిలో జరుగుతున్న చివరి దశ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కైలాస భూమి పనులు దాదాపుగా పూర్తయ్యాయని కొద్ది రోజుల వ్యవధిలోనే దీనికి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.చనిపోయిన వారి అంత్యక్రియలు చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గ్రహించి నూతన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి ఈ కైలాస భూమి పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.దాతలు ,ప్రభుత్వ నిధులతో పూర్తి స్థాయిలో ఈ కైలాస భూమిని అభివృద్ధి చేస్తున్నట్లు సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంబూరి రెడ్డియ్య, కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,ముద్రగడ సుబ్బారావు, పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ







**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 19:**స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకల్లో నారాయణ సేవ కార్యక్రమం లో భాగంగా ఆదివారం సిరిగిందలపాడు

శ్రీ రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో రంపచోడవరం గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులకు రేషన్ కిట్స్ పంపిణి చేశారు.రంపచోడవరం గ్రామ పంచాయతీ లో పనిచేసే 17మంది పారిశుద్య కార్మికులకు రేషన్ కిట్స్ అందజేశారు. ఒక్కోక్క రేషన్ కిట్స్ లో 9రకాల వంట సరుకులు కందిపప్పు కిలో, మినపప్పు కిలో, పంచదార కిలో ,గోధుమపిండి కిలో, వేరుశెనగగుళ్ళు కిలో, ఇడ్లీ రవ్వ ,కరాచీ రవ్వ కిలో, వంటనూనె కిలో ,టీ పౌడర్ 100గ్రాముల తోకూడిన కిట్లను పంపిణీ చేసి వారికి అన్నదానం చేశారు. ఈ పంపిణి కార్యక్రమం లో వైద్య నిపుణులు డాక్టర్ వేంకట సుబ్బారావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ కుమార్, డాక్టర్ ఉమా మహేష్, గ్రామ పంచాయతీ శానిటేషన్ సెక్రటరీ బి. స్. వి. వి సత్య నారాయణ రెడ్డి, రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కో ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ సూర్య, దాసరి పెద్ద అప్పారావు, పాల్గొనట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయనంద జీ మహారాజ్ తెలిపారు.

## ప్రమాదవశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి



**సీతానగరం , పెన్ పవర్, జనవరి 19:** ప్రమాదవశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. సీతానగరం మండలంలోని ఉండేశ్వరపురం గ్రామపంచాయతీ సమీపంలో గల శుద్ధ చెరువులో బహిర్భూమికి వెళ్లి ఉండేశ్వపురం గ్రామానికి చెందిన చండిక వెంకన్న అనే వ్యక్తి (27) ప్రమాదవశాత్తు పిట్స్ రావడంతోచెరువులో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రామసేన సంస్థ ద్వారా సినీ కళాకారులు, కార్మికులకు తోడ్పాటును అందిస్తాం

- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు





**గోకవరం/రాజమహేంద్రవరం జనవరి 19 :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థ ద్వారా సినీ కళాకారులకు, కార్మికులకు తోడ్పాటును అందిస్తామని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన రామసేన అధ్యక్షులు,బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు .రాజమహేంద్రవరం ఆనంకళా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సినీ వర్కర్స్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు.కార్యక్రమంలో అయన మాట్లాడుతూ తమ రామసేన సంస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఇబ్బందులు ,సమస్యలతో ఉన్న కళాకారులు,సినీకార్మికులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. అనంతరం ఫిలింనగర్ క్రియేటివ్ కల్చలర్ క్లబ్ బ్రోచర్ ను ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, ఉంగరాల ఆదివిష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## చౌక డిపో డీలర్ల నియామక వ్రాత పరీక్ష ప్రశాంతం





**కొత్తపేట,పెన్ పవర్, జనవరి19:**డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న ,నూతనముగా ఏర్పాటు చేయబోవు చౌక ధరల దుకాణములకు సంబంధించి చౌక డిపో డీలర్ల నియామకం కొరకు కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిది లో గల 61 చౌక ధరల దుకాణములకు ఆదివారం ఉదయం 10.30 నుండి 12.00 గంటలవరకు కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు రెవెన్యూ డివిజినల్ అధికారి, కొత్తపేట వారి పర్యవేక్షణలో వ్రాత పరీక్ష నిర్వహించినారు.ఈవ్రాత పరీక్షకు 112 అభ్యర్ధులకు గాను 109 అభ్యర్ధులు హాజరైనారు. పరీక్ష కేంద్రంను డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పౌర సరఫరాల అధికారి అమలాపురం వారు సందర్శించియున్నారు, వ్రాత పరీక్ష ప్రక్రియ అంతయూ ప్రశాంతంగా జరిగినదని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన గండి పోచమ్మ తల్లి ఆలయం...





- అమ్మవారి దర్శనానికి, పాపికొండలు విహారయాత్రకు భారీగా పర్యాటకులు.
- దేవీపట్నం ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్లియర్.

**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి19:** ఇసుక వేస్తే రాలనంత జనం.అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.వివిధ వాహనాలతో కిక్కిరిసిపోయిన ప్రదేశం.పర్యాటకులతో సందడిగా మారిన గోదావరి నదీ ప్రాంతం.ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.ఆదివారం దేవీపట్నం మండలంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి దర్శనాలు చేసుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు.వేల సంఖ్యలో భక్తులు గండి పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని,తీర్థప్రసాదాలు స్వీకరించారు. మరో ప్రక్క పాపికొండలు విహార యాత్రకు వెళ్లే పర్యాటకులతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది.వాహనాలు భారీగా పార్కింగ్ చేశారు.15 పర్యాటక బోట్లలో 986 మంది పర్యాటకులు పాపికొండలు విహారయాత్రకు వెళ్లారు.అమ్మవారి ఆలయానికి వెళ్లే రోడ్డు,పాపికొండల బోట్ పాయింట్ వద్ద వాహనాలు ఎక్కడికి అక్కడ పార్కింగ్ చేసేసారు.ఈ కారణంతో కొంతసేపు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.దేవీపట్నం ఎస్సై షరీఫ్ సిబ్బందితో కలిసి వచ్చి వెంటనే సమస్యను పరిష్కరించారు.ప్రధాన రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాలను ఖాళీ స్థలాల్లో పార్కింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టారు.అదేవిధంగా పాపికొండలు విహార యాత్రకు వెళ్ళే పర్యాటకుల కార్లను వరుస క్రమంలో పార్కింగ్ చేయించారు.దీనితో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయింది.రోడ్డుపై ఎవరు వాహనాలు పార్కింగ్ చేయకూడదని,ఇది అందరికీ సమస్యగా మారుతుందని,ఖాళీ స్థలాలలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని ఎస్ఐ షరీఫ్ సూచించారు.సంక్రాంతి పండుగ సెలవులు నేపథ్యంలో ఈ ఆదివారం అమ్మవారి దర్శనానికి,పాపికొండలు విహార యాత్రకు జనాలు భారీగా తరలివచ్చారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారందరూ జాగ్రత్తలు పాటిస్తూ,సురక్షితంగా తిరిగి వెళ్లాలని అధికారులు సూచించారు.



## విశ్రాంతి ఉద్యోగులు విధిగా లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 19**: విశ్రాంతి ఉద్యోగులు విధిగా లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బంది సహకారంతో మూడో విడత లైఫ్ సర్టిఫికెట్లను నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ పెన్షన్ దారుల కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 28 లోపు తదుపరి పెన్షన్ పొందేందుకు లైఫ్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా సమర్పించాలి అన్నారు. పెన్షన్ దారుల కుటుంబ సభ్యులకు కార్యాలయ ఆవరణంలో మూడు విడతలుగా 128 మంది పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు చేయించడం జరిగిందన్నారు. మంచం నుండి లేవలేని పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్స్ ఇంటికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్లను నమోదు చేస్తామన్నారు. ఇటీవల కాలంలో పెన్షన్ పొందుతూ తల్లిదండ్రులు మృతి చెందిన అవివాహిత వికలాంగ యువతులు చల్లా రేవతి, షేక్ నూర్జహాన్, షేక్ రసూల్ అనే యువతులకు రావలసిన బకాయిలతో సహా నూతన పెన్షన్ మంజూరుకు సహకరించిన ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ ఆఫీసర్ మరియు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షుడు చెన్నాప్రగడ సత్య గాంధీ, కోశాధికారి మజ్జి తాతారావు, పి పుల్లయ్య, ఎస్ టి ఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు లేక పెద రమణయ్యపేట గ్రామస్తులు ఇబ్బంది..

- వర్షం పడితే బురదమయంగా మారుతున్న రోడ్లు..
- ఆందోళన చేపడుతున్న గ్రామస్తులు..





**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి19:**ప్రభుత్వాలు పాలకులు మారిన గ్రామాల స్థితిగతులు మారడం లేదు. కానీ ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కానీ నేటికీ ఇందుకూరు పంచాయతీ పెద రామయ్యపేట గ్రామానికి రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది.ఫలితంగా ఆ గ్రామంలో రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ఆ గ్రామ ప్రజల అవస్థలు పడుతున్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్లన్నీ బుధమయంగా మారి గుంతలు పడి ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.పెద రమణయ్యపేట గ్రామస్తులు రోడ్డు లేక పడుతున్న అవస్థలను గుర్తించి ఆదివాసి జేఏసీ నాయకులు న్యాయ అవగాహన సదాసు ఏర్పాటు చేసి గిరిజన గ్రామస్తులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు కావస్తున్న గిరిజన గ్రామాలకు సరైన రోడ్లు లేకపోవడం చాలా బాధాకరమైన,గిరిజన గ్రామాలకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వంతో,ప్రభుత్వ అధికారులతో,న్యాయ పోరాటం చేస్తామని,పోలవరం నిర్వాసిత గ్రామమైన కచ్చులూరు,పెద్ద రమణయ్యపేట,గ్రామాలకు,బీటీ,రోడ్లు,త్రాగునీరు,అందించాలని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి గ్రామస్తులకు న్యాయం చేస్తామని గిరిజన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,కార్యదర్శి సాయిరాం,ఆదివాసి మండల కార్యదర్శి యార్లగడ్డ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జాతీయ రజితోత్సవ సేవా పురస్కారాన్ని అందుకున్న ::శ్యామ్ జాదుగర్



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 19:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు మనస్తత్వవేత్త ఉపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్,కోనసీమ చిత్రకళా పరిషత్ 35వ వార్షికోత్సవం సందర్భంగాఅది వారం కళా బ్రహ్మోత్సవాలలో అమలాపురం సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు పాల్గొని శ్యామ్ విద్యావ్యవస్థకు చేస్తున్న కృషికి కోనసీమ చిత్రకళా పరిషత్ రజితోత్సవ సేవ పరిష్కారాన్ని అందించారు.అనంతరం శ్యామ్ ఇచ్చిన బ్లైండ్ ఫోల్డ్ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ వ్యవస్థాపకుడు కొరసాల సీతారామస్వామి, రవితేజ, లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు

- నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అప్పన్న బాబు



**గంగవరం, పెన్ పవర్, జనవరి 19:**రైతుల ఇంటి వద్దనే పశువులకు వైద్యం అందించాలనే సంకల్పం తో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని నెల్లిపూడి గ్రామీణ పశువైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20 నుండి 31 వరకూ పది రోజుల పాటు మండలము లో ప్రతీ గ్రామపంచాయతీ లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరాలలో సాధారణ వ్యాధులకు, గర్భకోశవ్యాధులకు చికిత్స తో పాటు లేగదూడలకు ఏటికపాముల నివారణకు, గొర్రెలు, మేకలలో వ్యాధినిరోధక టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పశుసంపద కల్గిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. అలాగే తమ సిబ్బంది గ్రామాల్లో పర్యటించే సమయంలో రైతులు తమ ఇళ్ల వద్ద ఉండి తమ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# అమిత్ షాను వెంటనే అరెస్ట్ చేయాలి




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 19:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించి రాష్ట్ర నికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేంద్ర హోంమంత్రి అమీషాను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జీలుగుమిల్లిలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం ప్రజా సంఘాలు పూలమాలవేసి గో బ్యాక్ అమిత్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి దుర్గారావు జీలుగుమిల్లి కార్యదర్శి ఎన్.వి అప్పారావు మాట్లాడుతూ బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా అంబేద్కర్ ప్రజల నుంచి దూరం చేసే విధంగా మతోన్మాద విచ్ఛిన్నకర మాటలతో పాలకులు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు .దేశ స్వాతంత్ర పోరాటంలోనూ రాజ్యాంగ నిర్మాణంలోనూ కనీస పాత్రలేని బిజెపి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అంబేద్కర్ను కించపరిచే అర్హత లేదన్నారు. హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . విశాఖ ఉక్కు 14 వేల కోట్లు కేటాయించి విశాఖను కాపాడినట్లు ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. నిధులు కేటాయించడం ఆహ్వానించినప్పటికీ ప్రజలను మోసగించే మాటలు సిగ్గుచేటు అన్నారు. అమీషా పర్యటనను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిట్టి బొమ్మ కొండలరావు, సిరి బత్తుల సీతారామయ్య, నేలటూరి నిర్మల తదితరులు మాట్లాడారు.

# జెకేసిటి వాలిబాల్ టోర్ని విజేతగా వేగితోట



**చింతూరు, పెన్ పవర్, జనవరి 19:**అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో క్రీడలను ప్రోత్సాహించాలి క్రీడలలలో గ్రామీణ యువకులు రానించాలి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే ముఖ్యోద్దేశంతో ఏజెన్సీలో యువతను ప్రోత్సహిస్తూ జమాల్ ఖాన్ చారిటీబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సహాయ సహకారలు అందిస్తూన్న చైర్మన్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలలో భాగంగా లో చింతూరు సంతపాకాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో డివిజన్ నుండి 28 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానం లో వేగితోట, ద్వితీయ స్థానం చొప్పల్లి టీమ్ లు విజేతలగా నిలిచాయి. ఎంతో హోరా హోరిగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి సెట్ ను వేగితోట 25, చొపల్లి 23 రెండో సెట్ అంతే హోరా హోరిగా చివరివరకు పోరాడుతు ఆడిన వేగితోట, చొప్పల్లి మధ్య ఉత్కంట భరింతంగా సాగిన రెండో సెట్ ను 30, 28 తేడాతో వేగితోట కైవసం చేసుకుని ట్రోఫీ విజేతగా నిలిచింది. ఫైనల్ కు చేరుకుని విజేతలగా, రన్నర్ టీమ్ లకు అభినందనలు తెలిపారు.

# జనవరి 20 నుండి గ్రామాల్లో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు




**సీతానగరం, పెన్ పవర్, జనవరి 19:**ఈ నెల 20 వ తేది నుంచి 31 వరకు సీతానగరం మండలం లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని సీతానగరం మండలం పశు వైద్యాధికారులు డా. ఆంఢ్ర ఫణీంద్ర తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలం లో 10 ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరిక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన వంటి సేవలు అందిస్తామన్నారు.ఉచిత పశు ఆరోగ్య శిబిరాలద్వారా తమ పశు వులకు తగిన వైద్య సేవలు పొందవలసిందిగా కోరుతున్నామన్నారు. పశువులలో జలగ వ్యాధినివారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకాశాలు ఉన్నాయన్నారు. లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలు అరికట్టవచ్చు నని ఆయన తెలిపారు.

పాడి రైతులంతా ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ






**తాడేపల్లిగూడెం , పెన్ పవర్,జనవరి 19:**గ్రామ పంచాయతీలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. ప్రాంతీయ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం ఆదివారం మధ్యాహ్నం సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది. యూనియన్ అధ్యక్షుడు తాడేపల్లి సుబ్బరాజు అధ్యక్షత వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల సాగించిన కార్యకలాపాలను సుబ్బరాజు వివరించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ పంచాయతీల్లో చిరకాలంగా కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న కార్మికుల కృషితోనే గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుద్దీపాలు, వంటి సేవలు ప్రజలకు అందుతున్నాయని , అలాగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో వారి సేవలు కీలకంగా కొనసాగుతున్నాయని అన్నారు. అయితే కాంట్రాక్టు కార్మికులకు సరైన పని పరిస్థితులు , వేతనాలు, ఇతర సదుపాయాలు లేకపోవడం విచారకరమని సోమసుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి సేవలను , ఉద్యోగ, వేతన వ్యవస్థలను క్రమబద్ధం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వారికి పి.ఎఫ్., ఈ ఎస్.ఐ. సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ , సహ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని , వారు సానుకూలంగానే స్పందించారని తెలిపారు. అవసరం అయితే సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో ఉద్యమానికి పంచాయతీ కార్మికులు సిద్ధం కావాలని డి. సోమసుందర్ పిలుపు ఇచ్చారు.

ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ పంచాయతీ కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, వారాంతపు సెలవులు , ఇతర సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ సెలవులు, కనిసవేతనాల విషయంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో జారీ చేసిన గెజెట్లను అమలు చేయాలని కోరారు. ఏఐటీయూసీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.లక్ష్మినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ తదితరులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని , కార్మికులు చేపట్టే పోరాటాలకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మిక సమస్యలపై మరోసారి ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను కలిసి విన్నవించాలని సమావేశం నిర్ణయించింది. సుమారు ముప్పై గ్రామాలకు చెందిన కార్మికులు హాజరయ్యారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**ఏలూరు పెన్ పవర్ 19:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దివస్ కార్యక్రమం దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కొత్త ముప్పర్రు గ్రామ పంచాయితీ నందు శనివారం నిర్వహించారు. పారిశుద్ధ్య పరికరాలతో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం మన పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి కాకర్ల తంబి ప్రజలతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు, స్పెషల్ ఆఫీసర్ సూర్య కుమార్, డ్వాక్రా మహిళలు,



సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వేమన పద్యాలు నేటి తరానికి ఎంతో ఉపయోగం.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19**:సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల నుంచి దర్శించి వాటిని తన పద్యాలలో ప్రదర్శించిన వేమన సాహిత్యం నేటి తరానికి ఎంతో ఉపయోగమని మాజీ సర్పంచ్ ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు) పేర్కొన్నారు. ఆలమూరు మండలం జొన్నాడలో వేమన రెడ్డి సంక్షేమ సంఘం అధ్వర్యంలో వేమన జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, సామాజిక వ్యవస్థ మీద వేమన తన కలం ద్వారా దుయ్యబట్టారని అన్నారు.మతం పేరిట సామాన్యులకు జరిగే మోసాలు నిలదీశారని అన్నారు. ప్రజాకవి, గొప్ప మానవతావాది అయిన వేమన పద్యాలు సమాజానికి మార్గదర్శకాలు వంటివని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మారిశెట్టి శ్రీనివాస రావు, మాజీ ఎంపిటిసి తాడి నాగమోహన రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, తాడి మెహెర్ ఆదిత్య రెడ్డి, మేడపాటి వెంకట కృష్ణ రెడ్డి, సత్తి వెంకట్ రెడ్డి, తాడి సత్య నారాయణ రెడ్డి, తమలంపూడి కృష్ణ రెడ్డి, కర్రి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి రాక



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 19:**తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేసారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే విచ్చేసి ప్రజా సమస్యలను పరిష్కరించెదరని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తాళ్లపూడి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు తాళ్లపూడి, తాడిపూడి, పెద్దేవం గ్రామాలకు చెందిన చెక్ లు పంపిణీ కూడా జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 19:**దేశ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దానవర ప్రసాద్ డిమాండ్ చేశారు . ఆదివారం శేష మహల్ సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో దానవరప్రసాద్ మాట్లాడారు . కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్, అంబేద్కర్ అంటూ అంబేద్కర్ ఆదరించడం కాదు అదేదో దేవుడిని ఆరాధిస్తే ముక్తి అన్న దొరుకుతుందని వ్యాఖ్యానించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అంబేద్కర్ వాదులను, అంబేద్కర్ను అవమానపరచడమే అన్నారు. సోమనాథన్ కమిషన్ రిపోర్ట్ ను అమలు చేయాలని కోరారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు . అమీషాను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరు ఎవరిని ఆరాధించాలనిది రాజ్యాంగం




కల్పించిన హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయరాజు, దుర్గాప్రసాద్, నూకరాజు ,లక్ష్మణరావు, కొల్లి శ్రీను, దుర్గారావు, గవరరాజు ,అసిన్ భాష, రాంబాబు, శ్రీను ,పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ చలమయ్యను పరామర్శించిన ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 19:** నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి భర్త తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ చలమయ్యను ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు ఆదివారం పరామర్శించారు. ఇటీవల చలమయ్య అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు బుర్రకు ఆపరేషన్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రకృతి పర్యావరణం పరిరక్షణ సంఘం సభ్యులు చలమయ్యను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చలమయ్య పరామర్శించిన వారిలో సంఘ సభ్యులు రౌతు సహదేవుడు, కరోతు సత్యనారాయణ, అలమండ మధుసూదన్ రావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19:**ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా మిస్ బ్రదర్స్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో గత నెల 24వ తేదీన నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం బహుమతుల ప్రధానం చేశారు. బైబిల్ క్విజ్, ఇతర ఆటల పోటీలను నిర్వహించగా, యాళ్ల దేవదాస్ హయ్యర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్యాంసుందర్ బహుమతులను ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ నాయకులైన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), నాంద్ర నాగ మోహన్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది డాక్టర్ చెరుకూరి శ్రీహరి, గుత్తుల శ్రీనివాస్ కలిసి బహుమతులను విద్యార్థులకు అందజేసి అభినందించారు. పాస్టర్ చంద్రశేఖర్, గ్రామస్తులు,చిన్నారులు పాల్గొన్నారు.

# మన రాష్ట్రానికి వస్తున్న అమిత్ షాను తిరిగి వెళ్లాలి

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.19:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి మన రాష్ట్రానికి వస్తున్న అమిత్ షాను వెంటనే ఇంటికి వెళ్లాలని డిమాండ్ చేశారు. మండలంలోని రేఖపల్లి జంక్షన్ వద్ద ఆదివారం సిపిఎం నాయకులు మానవహారం నిర్వహించి,అమిత్ షా వెనుకకు తిరిగి వెళ్లాలి అంటూ వినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్,ను అమిత్ షా అహంకార పూరిత,అవమాన కరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.కోట్ల ప్రజల మనోభావాలను కించపర్చేలా అమిత్‌షా వాఖ్యలు చేశారన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులతో గద్దెనెక్కిన మోడీ అమిత్‌షా వ్యాఖ్యల విషయంలో మౌనం ప్రదర్శించడం తగదు అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదని,దేశ ప్రజలందరూ సమానత్వంతో సామాన హక్కులు కలిగి ఉండాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు.మంచి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు.మన రాష్ట్రానికి వస్తున్న అమిత్ షాను తక్షణమే తిరిగి వెళ్లాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు వడ్లాది రమేష్,హజరత్,కె.కాంతారావు,కె సత్యనారాయణ,తాతబాబు,పాండురాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ముారారి దుర్గమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

బందోబస్తు ఏర్పాటు చేసిన జగ్గంపేట సీఐ






**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 19:** గండేపల్లి మండలంలోని మురారి దుర్గమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పండుగ ముగియడంతో నైవేద్యాలు పెట్టుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కోళు ,, మేకలు మొక్కులు చెల్లించుకుని కుటుంబసభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అయితే ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని చర్యలు తీసుకున్నారు. అలాగే తోపులాటలు, ఘర్షణలు, గొడవలు, దొంగతనాలు జరగకుండా జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేశారు. ఆలయం సమీపంలో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

# అమిత్ షా గో బ్యాక్ - వామపక్షాల నాయకులు.



**గోపాలపురం/దేవరపల్లి,పెన్ పవర్, జనవరి 19:**కేంద్రమంత్రి “అమిత్ షా గో బ్యాక్ “అంటూ వామపక్షాల, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దేశ పార్లమెంట్లో అంబేద్కర్ పై అనూచితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆయన పర్యాటలను వ్యతిరేకిస్తూ దేవరపల్లిలో ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ సంపదనను పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తూ భారత రాజ్యాంగ అప్పులను హరిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం దేశంలో రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాలని రాజ్యాంగపరంగా ఎన్నికై మంచి హోదాలో ఉన్న వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ టి యు, సిఐటియు, ఏఐఎఫ్ టు యు, సిపిఐ నాయకులు రమేష్, నాగేశ్వరరావు,రత్నాజీ, ఆచంట సత్యనారాయణ, పోలుమాటి పెంటయ్య, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారం





**టి నరసాపురం, పెన్ పవర్, జనవరి 19:** టీ నర్సాపురం మండలం గ్రామపంచాయతీలోని కృష్ణాపురం తండాలో గతం వారం రోజులుగా ట్రాన్సుర్ పేలి పంచాయతీ మోటార్ కాలిపోయి. కృష్ణాపురం తండావాసులు మంచినీళ్లకు చాలా ఇబ్బందులు పడ్డారు. దానితో బంజారా బజరంగీ బేరి గ్రామ కమిటీ నాయకులు. దేవరపల్లి ముత్తయ్యను, జి లక్ష్మీనారాయణ పంచాయతీ సెక్రెటరీ ని అనేకసార్లు కలిసి సమస్యలను వివరించారు. వారు సానుకూలంగా స్పందించారు.సంఘం కృషితో మోటర్ బిగించడం వలన మంచినీటి సమస్య తొలగింది. బంజారా బజరంగీ బేరి కమిటీ సభ్యులు నాయకులు దేరుపల్లి ముత్తయ్యకు , పంచాయతీ సెక్రెటరీ జి లక్ష్మీనారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో. సవరం సుబ్బారావు. భూక్యా వేణుగోపాల్. జరబలరాజు. హ సావత్ వెంకటేశ్వరరావు. జరబలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటుకు భారీ ఆర్థిక ప్యాకేజీపై తుమ్మలపల్లి రమేష్ హర్షం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటూ కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక ప్యాకేజీ ఇస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం వస్తుందన్నారు. గతంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ వివిధ రూపాల్లో స్టీల్ ప్లాంటు ప్రయివేటీకరణ చేయొద్దని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఎన్నికల సమయంలో కూడా స్టీల్ ప్లాంట్ ప్రస్తావనపై కేంద్రంతో చర్చించారన్నారు. ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ చేసిన పోరాటాలు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కల్యాణ్, కూటమి నాయకుల ప్రత్యేక కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,440 కోట్లు భారీ ప్యాకేజీ ప్రకటించడం పట్ల ప్రధాని మోదీకి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రథసారథి యూనియన్ అకౌంటెంట్ స్వామి పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,19:**అమలాపురం లో అంబేద్కర్ కోనసీమ జిల్లా డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ (రథసారథి యూనియన్) ఎకౌంటెంట్ స్వామి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సాయంత్రం అమలాపురం బాలయోగి ఘాట్ లో రథసారథి యూనియన్ ప్రెసిడెంట్ సత్యానందం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రథసారథి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సెక్రటరీ మంద దుర్గారావు, కనకాల దొరబాబు, నెంబర్ కొండేపూడి సాయిబాబు, నెంబర్ జంగా వెంకటేష్, గెడ్డం శ్రీరామ్ తదితరులు.సభ్యులు అందరూ పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

# సత్యదేవుని సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి





**అన్నవరం, పెన్ పవర్, జనవరి 19 :** కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ వి. కామేశ్వరరావు కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుని సన్నిధికి ఆదివారం విచ్చేశారు. స్వామి వారి దర్శనార్థమై వచ్చిన జడ్జికి దేవస్థానం ఈవో సుబ్బారావు తో పాటు ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆయనకు దేవస్థానం వేద పండితులు గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనాపాటి, చిట్టి శివ తదితరులు ఆశీర్వచనములు అందించగా ఈవో సుబ్బారావు స్వామివారి ప్రసాదం మరియు చిత్రపటాన్ని అందించారు. ఆలయ అధికారులు కొండలరావు, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

**భీష్మ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష ..**

రానున్న మాఘమాసం లో అన్నవరం సత్యదేవుని సన్నిధికి ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారనే అంచనా పై వారికి కల్పించాల్సిన సౌకర్యాలు ఏర్పాట్లు మరియు భీష్మ ఏకాదశి రోజున చేయాల్సిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో ఈవో సుబ్బారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండపైన గల ప్రకాష్ సదన్ లోని ధర్మకర్తల మండలి సమావేశపు హాలులో ఆదివారం చైర్మన్ ఐవీ రోహిత్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా కొండపైన వ్రతాలు మరియు దర్శనాల సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారని వసతి సౌకర్యాలు, వ్రతాలు, దర్శన క్యూలైన్ల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, పులిహోర దద్దోజనం వంటి అల్పాహార వితరణ వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. దేవస్థానం గార్డులతో పాటు ఎస్పీఎఫ్, ప్రైవేటు సెక్యూరిటీ, పోలీసు హోంగార్డులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భక్తుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ ,నూక రత్నం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విశ్వనాధుల సత్యనారాయణ, రాంబాబు, సహాయ కమిషనర్ రామ్మోహన్ రావు, ఏఈవోలు కొండలరావు, కృష్ణారావు, జగ్గారావు, సిసి రెడ్డి, శ్రీనివాసు, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# గన్నవరపు శ్రీనివాసరావు కు పలువురు వైసీపీ నేతలు అభినందనలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి, 19:**పి.గన్నవరం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త గా నియమితులైన అయినవిల్లి మండల జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు ని ఆయన నివాసం వద్ద ఆదివారం అయినవిల్లి మండలానికి చెందిన పలువురు నేతలు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.జగన్నాధపురం సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్, చింతా రాంబాబు, నేదునూరి ధనరాజు, నేదునూరి ధన దుర్గ ప్రసాద్, రాయి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రేషన్ డీలర్ల వ్రాతపరీక్ష



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 19 :** పెద్దాపురం డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసే నిమిత్తం స్థానిక మహారాణీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన వ్రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 50 రేషన్ డీలర్ల ఖాళీలకుగాను 119 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి తనిఖీ చేశారు. ఈ పరీక్షా కేంద్రానికి సూపర్ వైజర్ గా ఆర్డీఓ కార్యాలయ ఏవో కె.వి. మాధవరావు, డిటి ఎం.వి.వి. భానుకుమార్ బాధ్యతలు నిర్వహించారు.

# రోడ్డు వేస్తారా ధర్నాలు చేయాలా ?




**కుక్కునూరు, పెన్ పవర్,జనవరి 19 :** మండలంలోని కుక్కునూరు నుంచి భద్రాచలం వెళ్లే నూతన రహదారి పనులు ఆలస్యం కావటం వల్ల ప్రజలు దుమ్ముతో అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటా చారి అన్నారు.పెదరావిగూడెం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుక్కునూరు నుంచి భద్రాచలం వెళ్లే రహదారిపై వెట్ మిక్స్ పోసి నెల కావస్తున్నా నేటికి తారు పొయకుండా ఉండటం ప్రజలను ఇబ్బందులకు గురిచేయటం తప్ప మరొకటి లేదని ఆయన విమర్శించారు. గుంతలు లేని రోడ్డు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పటంతో హంగుఆర్భాటం తో 40 కిలోమీటర్ల రోడ్డు తవ్వి వదిలేస్తే దుమ్ముతో ప్రజలు నరకయాతన పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని రహదారి పనులు ముమ్మరంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.లేని పక్షంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కోసం ఎక్కడికక్కడ ధర్నాలు చేస్తామని తెలిపారు.

# కాకినాడ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 19 :** కాకినాడ రూరల్ లోని ఇంద్రపాలెం గ్రామం పాత మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో కాకినాడ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది.ఉదయం 8 గంటలకే ఇంద్రపాలెం పరిసర ప్రాంతాల నుండి ప్రజానీకం కంటి పరీక్షలు చేయించుకోవడానికి తరలి వచ్చారు.వారిలో పురుషులకు,మహిళలకు,పిల్లలకు,వృద్దులకు వయో బేధం లేకుండా కాకినాడ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ జె.జి.ప్రకాష్ నేతృత్వంలో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. వారందరికీ రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల నుంచి వచ్చిన వైద్య బృందం ఆధ్వర్యంలో సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు.మొదట వారికి బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఈ కంటి వైద్య శిబిరానికి 150 మంది హాజరు కాగా వారిని పరీక్ష చేసిన అనంతరం వారిలో 15 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్యులు వెల్లడించారు.అదేవిధంగా వైద్య శిబిరానికి వచ్చిన వారందరికీ భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.అంతకు ముందు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా లయన్స్ జిల్లా గవర్నర్ ఈ.వి.వి ఈశ్వర్ కుమార్,మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు,రెండవ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్,పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్ బాదం బాలకృష్ణ, పలువురు స్థానిక జనసేన నాయకులు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కాకినాడ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లి వారు ఏర్పాటు చేసిన నేటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేయాలని ఆకాంక్షించారు.

## యువత క్రీడల్లో రాణించాలి - కూసం మోహన్ రెడ్డి



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 19:**యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని గోపాలపురం సొసైటీ మాజీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గోపాలపురం వైఎస్ఆర్ ఆర్మీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కూసం మోహన్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, ముల్లంగి శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో యువత వ్యసనాలకు గురికాకుండా క్రికెట్ వంటి పోటీలపై దృష్టి పెట్టడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తూ అభివృద్ధి చెందాలన్నారు. సుమారు పది రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో వివిధ మండలాలకు చెందిన సుమారు 40 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. చాగల్లు గ్రామానికి చెందిన చెట్టు ప్రథమ స్థానాన్ని, పంగిడికి చెందిన జట్టు ద్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ జట్లకు అతిథుల చేతుల మీదగా పరమ స్థానానికి 50,000/- రూపాయలు, ద్వితీయ స్థానానికి 25,000/- రూపాయలు, ఉత్తమ బ్యాట్స్మెన్ ,బౌలర్లకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను అతిథుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సాధు పరిషత్ మహోత్సవాలు






**గోపాలపురం / దేవరపల్లి, పెన్ పవర్ ,జనవరి 19:**అఖిలాండ సాధు పరిషత్ 60వ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవరపల్లి గ్రామ శివారులో ఉన్న ఒక ఫంక్షన్ హాల్ లో ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. సాధు పరిషత్ అధ్యక్షులు పర విద్యానందగిరి స్వామీజీ పథకావిష్కరణ చేశారు. మొదటి రోజు జరిగిన కార్యక్రమంలో వాసుదేవానంద స్వామీజీ ,పరమేశ్వరానంద గిరి స్వామీజీ, గీత ప్రచారానంద స్వామీజీ, భక్త చైతన్యానంద సరస్వతి స్వామీజీ, సచ్చిదానందగిరి స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనాలను వినిపించారు. ఈ ఉత్సవాలకు హాజరైన భక్తులు ఆధ్యాత్మిక స్వామీజీల ప్రవచనాలను ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలకించారు. భక్తులకు నిర్వాహకులు అన్నపానీయలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె మునీశ్వరరావు, కరటూరి శ్రీనివాస్, ఆచంట సత్యనారాయణ, బల్ల సురేష్ చక్రం, గన్నమనేని కృష్ణ, యాగంటి కోటేశ్వరరావు తదితరులు ఈ ఉత్సవాలను పర్యవేక్షించారు.

## నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు



**వై రామవరం,పెన్ పవర్, జనవరి 19:** మండలంలో నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభించడం జరుగుతుందని వై.రామవరం పశు వైద్యాధికారి వీరేంద్ర తెలిపారు.

పశు వైద్య శిబిరాలు ఈ నెల 20 తేదీ నుండి 31తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు తోటకూర పాలెం లో దూడలలో బద్దె,ఏలిక పాములు నిర్వహణ, గోట్ ఫాక్స్ టీకాలు, పౌల్ట్రీ వ్యాక్సిన్, జనరల్ హెల్త్ చెకప్ లు చేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి వీరేంద్ర తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల పరీక్ష



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 19 :**జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 మండలాల్లో 146 రేషన్ షాపుల ఖాళీలకు గాను 709 మందికి కాకినాడ, పెద్దాపురం డివిజన్లో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో 654 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.కాకినాడ డివిజన్ కు సంబంధించి10 మండలాల్లో ఉన్న 96 ఖాళీలకు 584 అభ్యర్థులకు కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 535 మంది పరీక్షకు హాజరైయారు. ఈ రేషన్ డీలర్ల పరీక్షను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు పరిశీలించారు.అదేవిధంగా పెద్దాపురం డివిజన్ లోని 11 మండలాల్లో 50 రేషన్ డీలర్ల ఖాళీలకు 125 మందికి పెద్దాపురం ఎంఆర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించగా 119 మంది పరీక్షకు హాజరయ్యారు.ఈ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో కె.శ్రీరమణి తనిఖీ చేసి అభ్యర్థుల హాజరు వివరాలు పరిశీలించారు.

## రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవం లేనివారికి పాలించే హక్కు లేదు

- అమిత్ షా గో బ్యాక్
- వామపక్షాల నిరసన
- చంద్రబాబు, పవన్ వైఖరి మార్చుకోవాలి




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 19:**భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచితంగా,అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా మన రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడైనా పర్యటించే నైతిక హక్కు లేదని వామపక్షాల నాయకులు విమర్శించారు.అమిత్ షా రాష్ట్రంలో పర్యటనకు వచ్చిన నేపథ్యంలో అమిత్ షా గో బ్యాక్ అంటూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల నిరసన లో భాగంగా ఆదివారం ఉదయం కాకినాడ ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ, న్యూ డెమొక్రసీ నాయకులు జె. వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ లు మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదేపదే తలచుకుంటేనే మనువాదులు నిలబడలేక పోతున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిబంధన ప్రకారమే అమిత్ షా కేంద్ర మంత్రి అయిన సంగతి మరిచారా అని ఎద్దేవా చేశారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు ప్రధాని మోడీ కూడా బాధ్యత వహించాలన్నారు. రాజ్యాంగం స్థానంలో మనవాదాన్ని తీసుకొచ్చే ఆటలు ఈదేశంలో సాగవన్నారు. అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా కు చంద్రబాబు, పవన్ స్వాగతం పలకడం సమంజసంగా లేదన్నారు.ప్రజాస్వామ్యవాదులంతా బిజెపి పాలకుల రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఖండించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమొక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ, కె. నరసింహ, లోవ, నాగేశ్వరరావు, ఎల్లారావు, సత్తిబాబు, నూకరాజు, ప్రసాద్, కన్నారావు, లిబరేషన్ నాయకులు నరసింహారావు, సిపిఎం నాయకులు కె. సత్తిరాజు, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్. సతీష్, పాలిక రాజేంద్ర ప్రసాద్, అనపర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పంతం



హర్షం వ్యక్తం చేసిన సిద్ధార్థ నగర్ వాసులు

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 19 :**కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ 3 వ డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న సిద్దార్థ నగర్ సొసైటీ వాసులు స్థానిక సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ విచ్చేసారు.ఈ సందర్బంగా వారు ఎమ్మెల్యేను పార్కు అభివృద్ధి చేయాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పంతం నానాజీ త్వరలోనే పార్క్ అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తామని వారికి హామీ ఇవ్వడంతో స్థానిక వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక పెద్దలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతకు ఆలవాలము గాడ్ పీఠం...



రిటైర్డ్ జడ్జి.దుర్గాప్రసాదరావు



**అనపర్తి,పెన్ పవర్,జనవరి 19 :**మనలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించేది ఆళ్లవాళంగా నిలిచేది విజయదుర్గా పీఠం( గాడ్)అని హైకోర్టు రిటైర్డ్ జడ్జి యు. దుర్గాప్రసాదరావు పేర్కొన్నారు. రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకటసుబ్రహ్మణ్యం(గాడ్) 89వ జన్మదిన వేడుకలు ఆదివారం పీఠంలో ఘనంగా నిర్వహించారు. సాహితీవేత్త డాక్టర్ యర్రాప్రగడ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోరిటైర్డ్ జడ్జి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ గాడ్ ఇచ్చే సందేశాన్ని మన జీవితాలకు అన్వయించుకుని మంచి మార్గంలో నడవాలన్నారు. పీఠాలు ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నాయన్నారు. మనిషిలోని మానవత్వాన్ని మేల్కొలిపి, సన్మార్గంలో నడిపే విధంగా పీఠాధిపతులు, ఆధ్యాత్మికవేత్తలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. సమావేశంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి తుమ్మిడి రామ్‌కుమార్, సాహితీవేత్త ఆకెళ్ల విభీషణశర్మ, రిటైర్డ్ ప్రసార భారతి డిప్యూటీ డైరెక్టరు ఆర్.అనంతపద్మనాభరావు, శ్రీరంగం దేవస్థానం సంస్థానాచార్యులు పరాశుర లక్ష్మీనరసింహభట్ట, సాహితీవేత్త చిలకపాటి విజయరాఘవాచార్యులు, మేడసాని మోహన్, సాగరఘోష కవి, సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు విజయదుర్గాపీఠం ఆధ్యాత్మికతకు కేంద్రబిందువుగా భాసిల్లుతుందన్నారు. పీఠంలో బాంధవ్య విలువలు, ఆత్మీయత, అనురాగం, ఆప్యాయతలు లభిస్తాయన్నారు. అనంతరం వారు గాడ్ ఆశీస్సులు పొందారు.

పిఠాపురం నుంచి వచ్చిన కవి కోట శ్రీను రచించిన 'గాడ్ వైభవం' పుస్తకాన్ని సాహితీవేత్తలు ఆవిష్కరించారు. గాడ్ చిత్రపటంతో ఉన్న పోస్టల్ స్టాంప్‌ను అతిథులు ఆవిష్కరించారు. పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజులు సభానిర్వహణ చేశారు. ప్రతి ఒక్కరూ ధర్మ, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, మంచి ఆలోచనలు చేసే వారికి దైవం తోడుగా ఉంటుందని పీఠాధిపతి గాడ్ అన్నారు. భక్తులనుద్దేశించి ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ మంచి పనులు చేసేవారికి అమ్మదయ ఎన్నడూ ఉంటుందన్నారు. లోక కళ్యాణం కోసం నిత్యం పీఠంలో అనేక హోమాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు గాడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదె భాస్కరనారాయణ, సత్యవెంకటకామేశ్వరి, బి.రమ, పి.సత్యకనకదుర్గ, వాడ్రేవు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహిని కేశవ స్వామి దర్శించుకున్న : కాకినాడ అడిషనల్ కమిషనర్ ప్రశాంత్ కుమార్,




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 19:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేయించియున్న 11వ శతాబ్దం నాటి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామి ఆలయం ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారు. స్వామివారిని దర్శించుకుంటారు.ఆదివారం కాకినాడ జీఎస్టీ %డ% కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్ కుటుంబ సమేతంగా శ్రీ జగన్మోహిని కేశవ గోపాలస్వామి దర్శించుకుని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగాఆ లయ కార్య నిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి, స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రం తో సత్కరించారు.

## బిల్లు చేస్తే పని ఆగదు

**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 19 :**కుక్కునూరు నుంచి భద్రాచలం వెళ్లే రహదారి పనులు ఆలస్యం కావటానికి బిల్ సకాలంలో చెల్లించకపోవడంతో ఆగినట్టు సమాచారం.నూతన రహదారి నిర్మాణం చేపట్టి రోడ్డుపై వెట్ మిక్స్ పోస్తే దానివల్ల దుమ్ముతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల్లో ఒకింత అసహనం మొదలౌతుంది.పనులు జాప్యానికి ఆరా తీయగా ఇప్పటివరకు కాంటాక్ట్ దారుడు ఖర్చు పెట్టిన సొమ్ము రాకపోవటమే కారణం అనేది తెలుస్తోంది.వెట్ మిక్స్ వేసి కొన్నాళ్ళు వాటర్ తో దుమ్ము లేవకుండా తడుపుడు చేపట్టారు.బిల్ మరింత ఆలస్యం కావడంతో అప్పటి వరకు తడపాలంటే ఖర్చుతో కూడుకున్న పనితో కాంట్రాక్టర్లు వెనకడుగు వేసినట్టు సమాచారం.వెలేరు నుంచి వెంకటాపురం వరకు నిర్మించిన పనులు బిల్ చేయటంతో వాటితో ఈ పనులు మొదలైనట్టు సమాచారం.ఒక్క తారు లారీ కొనటానికి సుమారు 15 నుంచి 17లక్షలు అవసరం ఉండగా అలాంటివి మరిన్ని అవసరం ఉండగా,పెట్టిన ఖర్చులో ముందుగా కొంత బిల్ చేసినా కాంట్రాక్టర్లు వెంటనే తారు పోయటానికి సిద్దంగా ఉన్నట్టు సమాచారం.

## 21న మండల సర్వసభ్య సమావేశం



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19:**ఈనెల 21న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఏ.రాజు ఆదివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి మండల, గ్రామ స్థాయి అధికారులతో పాటుగా ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే మండల పరిధి వివిధ శాఖల అధికారులు ఇంతవరకు జరిగిన, జరగాల్సిన పనితీరులపై పూర్తి వివరాలతో తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్ పాల్గొన్నారు.

# 20 నుండి పశు ఆరోగ్య శిబిరాలు




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 19 :** జిల్లాలో పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 20వ తేదీ నుండి 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్ ను విడుదల చేసారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రంలోని పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తోందని ఆయన చెప్పారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి, రైతుకు ఆర్థిక అండను కలగచేయడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. పశుసంవర్థక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి అన్ని గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెటర్నరీ డిస్పెన్సరీ, వెటర్నరీ ఆసుపత్రి పరిధిలో అన్ని మండలాలలో ఎంపిక చేసిన గ్రామాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. శిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కోరారు.

జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో పశువైద్యులు పరీక్షించి ఉచితంగా వైద్యం అందిస్తారన్నారు. తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహిఇస్తామని చెప్పారు. ఎదకు రాని, చూలు కట్టని, ఇతర గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయడం, చూడి పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు ఇవ్వడం జరుగుతోందని ఆయన అన్నారు. పశువులకు, దూడలకు, సన్న జీవాలకు నట్టల మందు ఉచితంగా త్రాగించడం జరుగుతుందని, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందు జీవాలు, దూడలకు తాగించడం వలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పాడి పశువులకు నట్టల నివారణ మందు తాగించడం వలన పాల ఉత్పత్తి పెరగడంతో పాటు పునరుత్పత్తి మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా అన్ని గ్రామాలలో సామూహికంగా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందించడం జరుగుతుందని, గొర్రెలు, మేకలకు ఉచితంగా బొబ్బవ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని, తద్వారా సన్న జీవాలలో వ్యాధి నిరోధక శక్తితో పాటు పెరుగుదల, పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో గుర్తించిన జిల్లాలలో కోళ్ళకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందిచడంతో పాటు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో పశుపోషకులకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులపైన, పశువిజ్ఞానంపైన అవగాహనా సదస్సులు నిష్ణాతులైన పశువైద్యులతో నిర్వహిస్తున్నమని వివరించారు. శాస్త్రీయ పశుయాజమాన్యం, పరిశుభ్రత వలన పరిశుభ్రమైన పశు ఉత్పత్తుల ఉత్పత్తి, పశుగ్రాసాల వృధాని అరికట్టడం, వ్యాధుల వ్యాప్తి నియంత్రణ, ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సైతం లాభాసాటి పశు యాజమాన్యం జరుగుతుందని ఆయన చెప్పారు.

**పశుపోషకుల సంక్షేమంకు వివిధ పథకాలు**

పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు పశుసంవర్ధక రంగాన్ని మరింత మెరుగుపరచే క్రమంలో ప్రభుత్వం వివిధ నూతన పథకాలను ప్రవేశపెట్టి తోడ్పాటును అందించడానికి గోకులం, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశుబీమా, పెట్టుబడి రాయితీపై సరఫరా, పశుకిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు, లింగనిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయటం జరుగుతోందని మన్మథరావు వివరించారు. పశువులకు ఆశ్రయం కల్పించలేని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, దారిద్ర్య రేఖకు దిగువనున్న పేద పశుపోషకుల పశువులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక నిధులతో 90 శాతం రాయితీపై 2, 4, 6 పశువుల షెడ్ల నిర్మాణంను, 70 శాతం రాయితీపై గొర్రెలు, మేకలు, కోళ్ళషెడ్ల నిర్మాణం చేపట్టం జరుగుతోందని ఆయన చెప్పారు.

**23,940 గోకులాల యూనిట్లు మంజూరు**

ఈ ఆర్థిక సంవత్సరంలో 23,940 గోకులాల యూనిట్లు మంజూరు చేయగా, 22,337 గోకులాల యూనిట్ల పనులు ప్రారంభించడం జరిగిందని మన్మథ రావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము పశుగ్రాస భద్రతా విధానం 2021- 26 లో భాగంగా పశు గ్రాసాల అభివృద్ధి , పరిరక్షణ ద్వారా పశుగ్రాస అవసరాలను తీర్చడానికి, పశుగ్రాసంలో స్వయం సమృద్ధి సాధించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక అనుసంధానంతో నూరు శాతం రాయితీపై బహువార్షిక పశు గ్రాసాల క్షేత్రాలను ప్రోత్సహించడం జరుగుతోందని ఆయన అన్నారు.

వ్యక్తిగతంగా రైతులు 10 నుండి 50 సెంట్ల వరకు సాగు చేసుకోవచ్చని, 5 ఎకరాల లోపు భూమి గల చిన్న, సన్నకారు రైతులు అర్హులని తెలిపారు.

పశు ఆరోగ్య శిబిరాలలో అనేక కార్యక్రమాలను రైతులకు వివరించడం జరుగుతుందని, పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పశుసంవద్దక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 19 :** జిల్లాలో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకుల పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో పాలకొండ డివిజన్ లో సీతంపేట ప్రాజెక్టు పరిధిలో రెండు, భామిని ప్రాజెక్టు పరిధిలో ఒక పోస్టు, కురుపాం ప్రాజెక్టు పరిధిలో ఆరు., పార్వతిపురం డివిజన్ లో పార్వతీపురం ప్రాజెక్టు పరిధిలో ఒకటి, సాలూరు ప్రాజెక్టు పరిధిలో ఒకటి అంగన్వాడి సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశామని ఆమె చెప్పారు. పార్వతీపురం, సాలూరు, కురుపాం, సీతంపేట, భామిని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులలో ఏర్పడిన 11 అంగన్వాడి సహాయకుల పోస్టుల ఖాళీలను షెడ్యూల్ ట్రైబల్ హేబిటేషన్ గ్రామాలను అనుసరించి షెడ్యూల్ ట్రైబల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఒక యూనిట్ గా పరిగణించి కేటగిరిని నిర్ధారించి ప్రకటించడం జరిగిందన్నారు. స్థానిక స్థిర నివాసం కలిగిన అర్హులైన వివాహిత మహిళా అభ్యరద్దుల నుండి దరఖాస్తులు కోరడం జరిగిందని అన్నారు. ధరఖాస్తులను జనవరి 27వ తేది సాయంత్రం 5 గంటలలోపు సంబందిత ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూ తేదీ, స్థలము తదుపరి తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. భర్తీ నియమ నిబంధనల ప్రకారం వచ్చిన ధరఖాస్తుల్దారులను మాత్రమే ఇంటర్వ్యూ నకు పిలవడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ పోస్టుల భర్తీ చేయుటకు గానీ, నిలుపుటకు గానీ, రద్దు పరుచుటకు గాని నియామకపు కమిటీ చైర్మన్ కు పూర్తి అధికారం ఉందని ఆమె అన్నారు.

అంగన్వాడీ సహాయకుల నియమకానికి స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత మహిళా అయి ఉండాలని, 2024 జూలై 1వ తేదీ నాటికి 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని అన్నారు. ఎస్.టి. కేంద్రాలకు ఎస్.టి కేటగిరికి రోస్టరులో రిజిస్టరు కాబడిన పోస్టులకు 21 సంవత్సరములు నిండిన అభ్యర్థులు లేని ఎడల 18 సంవత్సరములు నిండిన వారిని కూడా పరిగిణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.

10వ తరగతి ఉత్తీర్ణులు అయినవారు అర్హులని, 10వ తరగతి పాస్ అయిన వారు లేనియెడల దాని కన్నా తక్కువ విద్యా అర్హత కలిగిన వారిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. ఎస్ టి హేబిటేషన్ కు కేటాయించిన పోస్టులలో ఎస్ టి అభ్యర్థులను మాత్రమే భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపికపై తుది నిర్ణయం కమిటీ కలిగి ఉంటుందని ఆమె చెప్పారు.

అభ్యర్థులు దరఖాస్తులను సంబంధిత ప్రాజక్టు కార్యాలయంలో పొందవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను అదే కార్యాలయంలో అందజేసి రశీదును పొందవచ్చని చెప్పారు. అంగన్వాడీ సహాయకులు నియామకానికి క్రింద తెలిపిన నిబంధనలు అనుసరించడం జరుగుతుందని పేర్కొంటూ ఈ విధంగా తెలిపారు. 10వ తరగతి పరీక్ష ఉత్తీర్ణత అయిన అభ్యర్థులకు 50 మార్కులు,

ప్రీస్కూలు టీచర్/కృషి/ప్రీస్కూల్ మేనేజ్మెంట్ లో ఇంటర్ మీడియట్ బోర్డు, గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ఇసిఇ వర్కర్ గా పనిచేయుచున్న వారికీ 5 మార్కులు, వితంతువులకు 5 మార్కులు,

మైనార్టీ తీరని పిల్లలు కలిగిన వితంతువులకు 5 మార్కులు., పూర్తి ఆనాథ, బాలసదన ప్రభుత్వ సంస్థలలో నివసించి మంచి నడవడిక, సత్ప్రవర్తన సర్టిఫికేట్ కలిగినవారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగులకు 5 మార్కులు, మౌఖిక ఇంటర్వ్యూకు 20 మార్కులు వెరసి వంద మార్కులకు పరిగణించడం జరుగుతుందని కనకదుర్గ తెలిపారు.

## నేటి నుండి కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం, ఇంటింటి సర్వే




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 19 :** జిల్లా వ్యాప్తంగా జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం, సర్వే ఈ నెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరుగుతుందని జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డా వినోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆశ కార్యకర్త ఒక వాలంటీర్తో పాటు గా ప్రతీ ఇంటికి వచ్చి తనిఖీ చేసి లక్షణాలు ఉన్నవారికి వైద్యధికారి పరీక్షించి చికిత్స అందిస్తారని అన్నారు. శస్త్ర చికిత్స అవసరము అయిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తారని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైన మెరిసే జిడ్డుగల చర్మం బత్తాయి తొక్కలా ఉండడం. చెవులపై వీపులపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పలు, వెంట్రుకలు రాలిపోవడం. కనురెప్పలు మూత పడకపోవడం. ముక్కుదిబ్బడ, ముక్కులో నుండి రక్తం కారడం. కాళ్లు చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండుట. అరచేతులు అరికాలలో స్పర్శ కోల్పోవడం. చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం .చేతుల నుండి వస్తువులు జారిపోవడం. కాళ్లకు చెప్పులు జారిపోవడం .తెలియకుండానే చేతులు, కాళ్లకు బొబ్బలు రావడం .చేతి వేళ్ళు ,కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం. ఇలాంటి లక్షణాలు కలిగి ఉంటాయని డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఎస్ భాస్కర రావు ప్రారంభిస్తారని తెలిపారు.

## గిరిజన అటవీ ఉత్పత్తిగిట్టుబాటు ధరలపై అవగాహన సదస్సు



**గుమ్మలక్ష్మీపురం , పెన్ పవర్, జనవరి 19:** గుమ్మలక్ష్మీపురం మండలంలో గల గొరడ గ్రామంలో, తెలుగుదేశం పార్టీ లోవముతా పది పంచాయతీల క్లస్టర్ ఇన్ చార్జ్ కిల్లక దాసు, ఆదివారం గిరిజనులకు అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరలపై వివరించడం జరిగింది.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... జిసిసి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గుమ్మలక్ష్మీపురం డి ఎం మరియు మేనేజ్ వారు సిబ్బంది, ప్రతి సంతల్లోనూ గిరిజన అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది, ఇందులో భాగంగా గత సంవత్సరం కంటే ఈ.. సంవత్సరం మన గిరిజన రైతులకు అటవీ ఉత్పత్తులపై గిట్టుబాటు ధరలు జిసిసి వారు.. బాగా కల్పించారని అన్నారు, కనుక ప్రతి ఒక్క గిరిజన రైతులు తమ పండించే అటవీ ఉత్పత్తులను, దళారులకు అమ్మకుండా నేరుగా జిసిసికి తీసుకువచ్చి సరైన గిట్టుబాటు ధరలకు అమ్ముకోవాలని గిరిజన సహకార సంస్థకు సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో... జిసిసి, డిఎం. మహేంద్ర కుమార్, మేనేజర్,.. సేల్స్ మాన్ కె. నాగేశ్వరరావు మరియు జిసిసి సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో మంచం పట్టిన బాలుడు

దాతల సాయానికై ఎదురుచూపు...



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి19:** తండ్రి చనిపోయి, తల్లి దూరమై అనాధలా మారి బాధపడుతున్న ఓ బాలుడికి, బ్లడ్ కాన్సర్ మరో తీరనివ్యధలా మారిపోయింది. వ్యాధి తగ్గక, చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రాణాపాయ స్థితిలో మంచం పట్టిన ఆ బాలుడి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన గోకిరి శ్యాం ప్రకాష్ (16) తండ్రి నాలుగైదు సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. తండ్రి లేక, తల్లి లేక అనాధలా మారిన శ్యాంప్రకాష్ ను బ్లడ్ క్యాన్సర్ పట్టిపీడిస్తోంది. చిన్నాన్న వరసైన గోకిరి శ్రీను కూడా తగిన చికిత్స చేయించే ఆర్థిక స్థోమతలేక సతమతమై పోతున్నాడు. ఇక చేసేదేలేక ఆ బాలుడు శ్యాం ప్రకాష్ రోజులు లెక్కపెడుతూ మంచాన పడ్డాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి చికిత్స నిమిత్తం తోచిన సాయం అందించాలని, మరిన్ని వివరాలకు 9381962125 సెల్ నెంబర్ ను సంప్రదించాలని బాధితుడు ప్రాధేయ పడుతున్నారు.

## గిరిజన అన్ని తెగల వారికి పీఎం జన్ మన్ గృహాలు మంజూరు చెయ్యాలి

- పీవిటిజిలకు పీఎం జన్ మన్ ఇల్లులకు 5 లక్షల రూపాయలు కేటాయించాలి.
- సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 19.** గిరిజన ప్రాంతంలో ఉన్న అర్హులైన నాన్ పీవిటిజీలకు పీఎం జన్ మన్ గృహాలు మంజూరు చేయాలని, పీవిటీజీలకు మంజూరు చేసిన పీఎం జన్ మన్ గృహాలకు 5 లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనర్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సిపిఎం నాయకులతో సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అప్పలనర్స మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో ఉన్న అన్ని తెగల అర్హత గల గిరిజన కుటుంబాలకు పీఎం జన్ మన్ గృహాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పివిటిజిలకు పీఎం జన్ మన్ ద్వారా ఇల్లులు నిర్మాణం కోసం 2 లక్షల 39 వేల రూపాయలు కేటాయించిందని, ఆదివాసీలు కొండలో రహదారి లేని ప్రాంతంలో నివాసం ఉంటున్నారన్నారు. గృహ నిర్మాణానికి సిమెంట్, ఇసుక, స్టీల్ అన్ని సామాగ్రిలు పెరిగిపోవడంతో ప్రభుత్వం కేటాయించిన డబ్బులు ఇండ్ల నిర్మాణానికి సరిపోదన్నారు. అందుకు 5 లక్షల రూపాయలు కేటాయించాలనీ, ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్ లో లబ్ధిదారులతో కలిసి చలో ఐటీడీఏ కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్, నాయకులు ఎం. నర్సింగ్ పడాల్, ఎస్ గాసీ రామ్ దొర, ఎంఎం శ్రీను పాల్గొన్నారు.

## 23 సంవత్సరాలుగా హెల్త్ అసిస్టెంట్లుగా ఉద్యోగులు పనిచేసి ఇప్పుడు ఇంటికి పొమ్మన ప్రభుత్వం

**2003 ఉమ్మడి రాష్ట్రంలో నోటిఫికేషన్ ద్వారా తెలుగు దేశం ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు**

**2024 తెలుగుదేశం కూటమి ప్రభుత్వం లో హెల్త్ అసిస్టెంట్లు ఉద్యోగాలు తొలగింపు**

**కోర్టు స్టేటస్కో ఇచ్చిన పట్టించుకోని ప్రభుత్వం**

**తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ అసిస్టెంట్లు యధావిధిగా ఉన్నారు**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 19 :-** 2003 ఉమ్మడి రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వంలో హెల్త్ అసిస్టెంట్ గా నియామకం చేసుకొని 2024 తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తొలగించిన హెల్త్ అసిస్టెంట్ లు

సుమారు రెండు వేల మంది ఆరోగ్య సహాయకులు (హెల్త్ అసిస్టెంట్స్) నిర్దాక్షిణ్యంగా విధుల నుండి తొలగించడం అన్యాయమని ఆరోగ్య సహాయకుల కుటుంబీకులు అంటున్నారు. నాటి ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు రెండు దశాబ్దాలకు పైగా(23 ఏళ్ల పాటు) ఆరోగ్య సహాయకుల చేత వెట్టి చాకిరి చేయించుకుని నేడు వారిని అర్థంతరంగా విధుల నుండి తొలగించడం 2003 సంవత్సరంలో అప్పటి జాయింట్ కలెక్టర్ కృష్ణ బాబు హెల్త్ అసిస్టెంట్ జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు 2024 డిసెంబర్ ఐదో తేదీ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు హెల్త్ అసిస్టెంట్స్ ని తొలగించారు, కోర్టు ఆర్డర్ ఉన్న,కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వాలే ఉద్యోగ నియామకాలు చేసి నేడు అవే ప్రభుత్వాలు ఆరోగ్య సహాయకులను నిర్దాక్షిణ్యంగా విధులనుండి తొలగించడంతో ఆ కుటుంబాలు అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ ఇబ్బంది పడుతున్నాయి. ఇప్పటికే 50 ఏళ్లకు పైబడిన ఆరోగ్య సహాయకులు ఉద్యోగం లేక, మరో ఉద్యోగానికి వెళ్లేందుకు వయసు మించిపోయి, మరో వృత్తి చేసుకోలేని స్థితిలో మనోవేదనకు గురవుతున్నారు. కేవలం ఉద్యోగాన్ని నమ్ముకుని కుటుంబ పోషణతో పాటు పిల్లల చదువులు, వివాహాలు, ఇతర కార్యక్రమాలపై ప్రణాళికలు రచించుకున్న ఆరోగ్య సహాయకుల కుటుంబాలు నేడు ప్రభుత్వం తీసుకున్న దుందుడుకు నిర్ణయం కారణంగా ఉద్యోగాలు లేక వేసుకున్న ప్రణాళికలన్నీ ఆర్థిక సమస్యతో కూడుకున్నవి కావడంతో చేసేదిలేక లబోదిబోమంటున్నారు. తమ సమస్య పరిష్కారానికి సంబంధిత ఉన్నతాధికారుల, పాలకుల చుట్టూ తిరిగిన ఫలితం కనిపించడం లేదని ఆరోగ్య సహాయకులు గగ్గోలు పెడుతున్నారు. చేసేదిలేక, ఆర్థిక ఇబ్బందులను చెప్పుకోలేక కొంతమంది ఆరోగ్య సహాయకులు మనోవేదనతో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు లేకపోలేదు. ఇటువంటి సందర్భాలలో ఆరోగ్య సహాయకుల పరిస్థితిపై ఏ ఒక్కరి వద్ద ప్రస్తావించిన ఇన్నేళ్లు విధులు నిర్వర్తించిన ఉద్యోగులను ఏ విధంగా తొలగిస్తారు అని అంటున్నప్పటికీ ప్రభుత్వము, సంబంధిత ఉన్నత ఉద్యోగులు మాత్రం తొలగించబడిన ఆరోగ్య సహాయకులపై కనీసం కనికరం లేకుండా నిర్దాక్షిణ్యంగా విధుల నుండి తొలగించి తమ కుటుంబాలను బజారున పడవేశారని ఆరోగ్య సహాయకుల కుటుంబీకులు ఆవేదనతో పాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు

చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మారావు స్పష్టం



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 19:**మండల కేంద్రమైన రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్స్ షాప్ లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిస్తున్నట్టు, ఎటువంటి అధిక ధరలకు విక్రయించలేదంటూ విచారణలో వెల్లడైందని చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మా రావు స్పష్టం చేశారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మండల కేంద్రానికి వచ్చిన చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మారావు, ఎస్ఐ శ్రావణి, హెడ్ కానిస్టేబుల్ రవితేజ, నర్సీపట్నం మొబైల్ హెడ్ కానిస్టేబుల్ మాణిక్యాలరావు, శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణ అనంతరం సీఐ మాట్లాడుతూ – ఎమ్మార్పీ ధరలకు తమకు మద్యం విక్రయిస్తున్నారని కొంతమంది వినియోగదారులు స్పష్టం చేసినట్టు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కూర్మారావు హెచ్చరించారు. ఈ విచారణలో పలువురు వినియోగదారుల స్టేట్మెంట్లను రికార్డ్ చేసినట్టు ఆయన వివరించారు.

# సావిత్రీభాయి పూలే జాతీయ ప్రతిభా

- పురస్కారం అందుకున్న డా పెండ్యాల లావణ్య




**ఏయూ, పెన్ పవర్, జనవరి 19 :**స్త్రీ విద్య, సమానత్వం,సాధికారతకు పాటుప డుతూ సేవలందించే ప్రతిభావంతులు నిష్ణాతు లైన వారికిచ్చే సావిత్రీభాయి పూలే జాతీయ పురస్కారాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా పెండ్యాల లావణ్య అందుకున్నారు. ఆదివా రం గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరం లో జరిగిన కార్యక్రమంలో యస్ పి యల్ టి వో వారు ఈ అవార్డును అందజేసారు. కృష్ణా- గుం టూరు జిల్లాల పట్టభద్రుల యం యల్ సీ కె. ఎస్. లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించ బ డిన ఈ కార్యక్రమంలో ఏ సి కాలేజి ప్రిన్సిపాల్ డా కె మోజేష్ ,మలినేని విద్యాసంస్థల డైరెక్టర్ మలినేని పెరుమాళ్ళ ,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంగలకు దురు గాయిత్రీదేవి చేతుల మీదగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని లావణ్య తెలియజే సారు.

ఈ కార్యక్రమంలో తన పేరు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదు చేస్తున్నట్లు నిర్వాహ కులు తెలియజేయటం సంతోషంగా ఉందన్నా రు. సావిత్రీభాయి పూలే జాతీయ ప్రతిభా పుర స్కారం అందుకున్న డా పెండ్యాల లావణ్య ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, తెలు గు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, తెలు గు విభాగ ఆచార్యులు ,పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు,తెలుగు సాహితీ, భా షాభిమానులు అభినందనలు తెలియజేసారు

# గుమ్మిరేవుల బస్సు పునరుద్ధరించరూ..!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గుమ్మురేవులకు నిలిపివేసిన గుమ్మిరేవుల ఆర్టీసీ బస్సు సర్వీసుని పునరుద్ధరించాలని దారకొండ,గుమ్మిరేవుల,పాతకోట,గుర్తేడు పంచాయతీల గిరిజనులు కోరారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం నుంచి చింతపల్లి మీదుగా గుమ్మిరేవుల మధ్య నడుపే ఈ బస్సు సర్వీసుని గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు రహదారులు కొట్టుకుపోయి నిలిపివేశారు. పాడైన రహదారులు తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. వాహనాల రాకపోకలకు మార్గం ఉన్నా గుమ్మిరేవుల బస్సు మాత్రం పునరుద్ధరించలేదు. దీంతో ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు రవాణాకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి బస్సుని పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# 100 అడుగుల లెట్స్ మేక్ ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్" క్లాత్ బ్యానర్







- విశాఖలో ప్లాస్టిక్ నిషేధానికి సోషల్ మీడియా
- ప్రభావశీలుల సహకారం స్ఫూర్తిదాయకం
- స్ఫూర్తిని కలిగించిన 100 అడుగుల"లెట్స్ మేక్ ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్" క్లాత్ బ్యానర్, ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్, బీచ్ సేండ్ ఆర్ట్, క్రంచి టీ కప్స్.
- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జనవరి 19 :** విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు ల నిషేధానికి చైతన్యవంతంతో సహకరిస్తూ ముందడుగు వేసిన సామాజిక మాధ్యమ ప్రభా వశీలులు ( సోషల్ మీడియా ఇన్ఫ్లుయె న్స ర్స్) అందించిన సామాజిక సహకారం అభినం దనీయమని,అందరికీ స్ఫూర్తిదాయకమని జీ. వీ.ఎం.సీ.కమిష నర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ, వై జాగ్ సోషల్ మీడి యా ఇన్ఫ్లుయెన్స్ర్స్, వైజా గ్ సిటీ పేజెస్ ఇన్నాకమ్యూనిటీ, మిలీని యం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంయుక్తంగా ఆర్కే బీచ్ సమీపంలో నిర్వహించిన ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ కార్య క్రమానికి పుష్ప-2 చిత్రం నటి కుమారి పావని, జీ.వీ.ఎం.సి.అధికారులతో కలిసి ముఖ్య అతిథి గా హాజర య్యారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లా డుతూ విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు ల నిషేధానికి సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్స ర్స్ ముందుకు వచ్చిన సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్స ర్స్ సామాజిక బాధ్యతతో అంది స్తున్న సహకారం అభినందనీయమ ని,అందరికీ స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవా దాలు కమిషనర్ తెలిపా రు. సింగిల్ యూజ్ ప్లా స్టిక్ వస్తువులను విశాఖ నగరంలో 2025 జన వరి ఒకటి నుండి నిషేధించడమైనద ని,అందుకు ముందస్తుగా 45 రోజు లు పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలు కుతూ ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిం చేలా ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించడ మైనదన్నారు. నగరంలో ప్లాస్టిక్ వస్తువులను అన్ని టినీ జీవీఎంసీ నిషేధించలేదని,ఈ విష యాన్ని ప్రజలందరూ ముఖ్యంగా గమనించాల ని, ఏవైతే ప్లాస్టిక్ వస్తువులు తిరిగి పునరుత్పత్తి కి ఉపయో గపడని ప్లాస్టిక్ వస్తువులను మాత్ర మే నిషేధించడమైనదని, అనగా 120 మైక్రాన్ల లోపు ఉన్నటు వంటి ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా విశాఖ నగరంలో నిషేధించడమైనదని తెలిపా రు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్రతి మనిషి జీవితం లో విడదీయరాని బంధంతో ముడిపడిపోతున్నాయన్నారు. మైక్రో ప్లాస్టిక్స్ మనకు తెలియ కుండానే శరీరంలోకి వెళ్తూ క్యాన్సర్ కి కారణాల వుతున్నాయన్నా రు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నగరంలో ప్రతి చోట, కాలువలలో, ప్రధాన గెడ్డలలో చిక్కు కొని ఒక ప్రధాన సమస్యగా పర్యావర ణానికి హాని కలిగిస్తూ జీవీఎంసీ కి ఆర్థిక భారంగా ఉం టున్నాయన్నారు. ఒక్క విశాఖ నగరంలోనే ఒక్క రోజుకు 15 టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్రజలు వినియోగిస్తు న్నారన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత మైన వస్తువులను ఉత్పత్తి ,సరఫరా చేసుకునేం దుకు ఉత్పత్తిదారులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వారికి కల్పించేలా జీవీఎంసీ చర్యలు చేపడుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తూనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యాపారం, వినియోగం ,ఉత్పత్తి, సరఫ రాదారు లపై తదుపరి జరిమానాలు విధించడమే కాకుం డా చట్టపరమైన చర్యలు కూడా చేప ట్టబడతా యని కమిషనర్ తెలిపారు. విశాఖ నగర పర్యా వరణాన్ని కాపాడుతూ, ప్లాస్టిక్ రహిత నగరంగా దేశంలోనే విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు,విశాఖ నగరాన్ని అభివృద్ధి పద ములు తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం కృషి చేస్తుందని, అందుకు ప్రజా సహకా రమే ఇటువంటి కార్యక్రమాలు ముఖ్య భూమిక అని ఆ దిశగా ప్రజలందరూ నగర అభివృద్ధి సహకరించాలన్నారు. అనంత రం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్నా కమ్యూనిటీ యాజమాన్యం సా మాజిక బాధ్యతతో 100 అడుగుల లెట్స్ మేక్ ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్"క్లాత్ బ్యానర్ రూపొందించి ఆర్కే బీచ్ మత్స్య దర్శిని ప్రాంతం నుండి జీ.వీ.ఎం.సీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీప బీచ్ లో "ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ "పేరున ఏర్పాటు చేసిన "సాండ్ ఆర్ట్" వరకు వాక్ థాన్ లో సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్స ర్స్, సినీనటి పావని జీవీఎంసీ అధికారు లతో కలిసి పాల్గొని , బీచ్ లో వ్యర్థాలను వెలికి తీశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి సహకరించిన అందరికీ కమిషనర్ అభినందన లు తెలిపారు. అనంతరం రాజమహేంద్రవరానికి చెందిన క్రంచి బిస్కెట్ కప్స్ ఉత్పత్తిదారులు విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రేరణ పొం ది, ప్లాస్టిక్ పొర కలిగిన టీ /కాఫీ కప్పులు, ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగే వారికి ప్రత్యామ్నాయంగా రాగి పిండితో తయారుచేసిన క్రంచి బిస్కెట్ టీ కప్పు లను ఉత్పత్తి చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ "టీ తాగండి -కప్పు తినండి "అనే నినా దంతో ఏర్పాటు చేసిన "టీ "ని సరఫరా చేయగా ఆ క్రంచీ కప్పులో జీవీఎంసీ అధికారులతో కలిసి కమిషనర్ "టీ" ను సేవించి స్ఫూర్తిని కలిగించా రు. ఇటువంటి సామాజిక స్పృహ కలిగిన క్రంచి కప్స్ ఉత్పత్తిదారులైన పొన్నాడ మణికుమారి, అలమూరి ఖేజియా లను అభినందించారు.

అనంతరం విశాఖ నగరానికి చెందిన పుష్ప-2 చిత్రం సినీనటి కుమారి పావని మాట్లాడుతూ విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువు లను నిషేధించిన జీవీఎంసీ యంత్రాంగానికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మని షిని ఈ ప్లాస్టిక్స్ ఆడంబరంగా ఆకర్షిస్తూ సకల మానవాళికి, మూగజీవుల ప్రాణాలకు హాని కలిగిస్తున్నాయని ,వాటిని పూర్తిగా నిర్మూలిం చేందుకు, భావితరాలకు భవిష్యత్తు బాటవేసె లా మన పర్యావరణాన్ని కాపాడే దిశగా ఒక బృహత్తర కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రారంభించి నిర్వహిస్తున్నందుకు విశాఖ వాసులుగా మన మందరం మన ఆరోగ్యాలను మంచి పర్యావర ణాన్ని కాపాడుకునేందుకు జీవీఎంసీ కి విశాఖ నగర ప్రజలందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్. వి నరేష్ కుమార్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వలన కలిగే అనర్థాలు ,ప్రత్యామ్నాయాలు వినియోగం వలన కలిగే లాభాలు, లభిస్తున్న వస్తువులు తదితర విషయాలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిష నర్లు ఎస్.ఎస్ .వర్మ ,డి.వి. రమణమూర్తి, జోన ల్ కమిషనర్ కె .శివప్రసాద్, సహాయ వైద్యాధికా రులు డాక్టర్లు కిరణ్ కుమార్, సునీల్ కుమార్, అప్పలనాయుడు, 600 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్,మిలీనియం సాఫ్ట్వే ర్ సొల్యూషన్ ప్రతినిధులు, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్నా కమ్యూనిటీ సభ్యులు, జీవీఎంసీ ఉద్యో గులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొ న్నారు.







# ఉప్పరగూడెం సగర్ల ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్......





**తెలుగుదేశం పార్టీ కార్యకర్త నక్కె అచ్చియ్య కుటుంబానికి 1,50,000 తన సొంత నిధులు ఇచ్చి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న విజయ్......**

**వైసీపీ నుంచి నక్క రాంబాబు అనే కార్యకర్త టిడిపిలోకి రాక.....**

**నాతవరం పెన్ పవర్ (జనవరి 19):** మండలంలో గల ఉప్పరగూడెం గ్రామంలో సగర్ల ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ ఉప్పరగూడెం ప్రజలు చూపించే అభిమానం వెలకట్టలేనిదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యకర్తకు ఏసమస్య ఉన్న మీ ముందు నేనుంటానని,కానీ మీ సమస్య ఇక్కడున్న నేతలు కానీ మాకు కానీ తెలియజేయ వలసిన అవసరం ఉందని అన్నారు. కార్యకర్తకు ఏ కష్టంలోనైనా అయ్యన్న కుటుంబం ముందుంటుందని తెలిపారు. ఎక్కడ కి వెళ్లిన అయ్యన్న తెలియని వ్యక్తి ఎవరు ఉండరని,ఏ ప్రాంతంలో మీకు సమస్య ఉన్న వెంటనే తెలియజేస్తా దానికి పరిష్కారం మేము చేస్తామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా జీవో ఇవ్వడం జరిగిందని,ఇదే తెలుగుదేశం ప్రభుత్వం బీసీల ప్రభుత్వం అనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి 11 వేల కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా తెలియజేశారు. ఎమ్మెల్యే వస్తుంటారు,పోతుంటారు కానీ ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి నిధులు తీసుకొచ్చే దమ్మున్న నాయకుడు అయ్యన్న అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశ కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ,తాడవ వైస్ చైర్మన్ మేడపరెడ్డి జోగిబాబు, సగర సాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు,అనకాపల్లి జిల్లా సెక్రెటరీ నక్క రమణ,సర్పంచ్ పైల రమేష్ నాయుడు,ఎక్స్ సర్పంచ్ పారుపల్లి రామచంద్ర, ఎంపీటీసీ లోక లోవరాజు, తెలుగుదేశం యువ నాయకులు,పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసి దేముడు, నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య,పారుపల్లి చిన్నబాబు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# విశాఖ ఉక్కు పరిరక్షణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర కీలకం.

జీకే వీధి.జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి19:**విశాఖ ఉక్కు పరిరక్షణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర కీలకమని, జీకే వీధి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన భారీ ప్యాకేజీ విశాఖ ఉక్కుకు వరమని, కార్మికుల చిరకాల వాంఛ నెరవేరడానికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కేంద్ర సాయం పట్ల కార్మికుల్లో హర్షతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ప్రకటన వెలువడిన వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దల ఎదుట పరిశ్రమ పరిరక్షణకు బలంగా వాదన వినిపించారని అన్నారు. విశాఖ ఉక్కు పై ఎప్పటికప్పుడు కేంద్ర పెద్దలను కలుస్తూ చిత్తశుద్ధితో పోరాడిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన కృషి ఫలించి నేడు కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11, 440 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిందని ఆయన అన్నారు.

# ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో..

## విద్యా వికాస కేంద్రాల నిర్వాహకులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్





**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 19 :** కైట్స్ స్కిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో 30 గ్రామాలలో జరుగుతున్న విద్యా వికాస కేంద్రాల నిర్వాహకులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కైట్స్ అధినేత గొర్లె రామునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలు నెలకొల్పడం ఆనందదాయకంగా ఉందని, విద్యుతోపాటు, సంస్కారం, సాంప్రదాయాలు పెద్దపీట వేయాలని, చదువులో ముందుండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు వారి జీవితంలో ఉపయోగపడే అంశాలను బోధించాలని, కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్ నిర్వాహకులకు ట్రైనింగ్ ఎలా ఇవ్వాలనే దానిపై తర్ఫీదు ఇవ్వడం జరిగింది. నిర్వాహకులు వద్ద ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో రెండు తెలుగు రాష్ట్రాల ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్ మరియు జిల్లా కోఆర్డినేటర్ వనజ, జిల్లా కోఆర్డినేటర్ గౌరీ నాయుడు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న చోడవరం ఎమ్మెల్యే





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారిని చోడవరం శాసనసభ సభ్యులు కె ఎస్ఎన్ఎస్ రాజు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనందకుమార్ స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

# అప్పన్నని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సుధా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె ఆనందకుమార్ మరియు ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. వారికి దర్శనం కల్పించి, స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విశాఖ నిర్మాణ మహాసభ కార్యక్రమం





**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 19 :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) విశాఖ జిల్లా నిర్మాణ మహాసభను పెందుర్తి ప్రెస్స్ క్లబ్ లో కె.అచ్యుత్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముందుగా ఏఐవైఎఫ్ పతాకాన్ని మాజీ విద్యార్థి, యువజన నాయకులు ఎన్.క్షేత్రపాల్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని యువత సమస్యలపై పోరాడే సంఘాల్లో ఏఐవైఎఫ్ అత్యంత కీలకమైన పాత్రని కొనియాడారు. దేశంలో ధన ప్రాబల్యంతో రాజకీయాలను భ్రష్టు పట్టించిన వ్యవస్థపై పోరుబాట మరింత ఉధృతంగా నిర్వహించాలని హితవు పలికారు. అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ ఆవిర్భావ సందర్భాలు, స్వాతంత్ర సంగ్రామంలో పోరాటాలను ప్రతినిధులకు వివరించారు. దేశంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలతో అన్నదమ్ముల కలిసి ఉండ్టే దేశ ప్రజల పట్ల నిత్యం కలహాలు సృష్టించి, తద్వారా దేశాన్ని విచ్ఛిన్నం చెసి, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు హామి మరిచి, కోట్లాది యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ జిడిపి వృద్ధి రేటు క్షీణిస్తున్న తప్పుడు ప్రచారాలతో అభివృద్ధి చెందిందనీ ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి నెల 6,7,8,9న శ్రీకాకుళం ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి వందలాది మంది యువత విచ్చేసి భవిష్యత్తులో యువత సమస్యలపై, ఉద్యోగా, ఉపాధి కల్పనకై పోరాటాలను ఈ మహాసభల్లో చర్చించిస్తామని, మీరూ పాల్గొని జయప్రదం చేయాలని, నిర్మాణా మహాసభల్లో జిల్లా నలుమూలల నుంచి హాజరైన ప్రతినిందులందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వై రాంబాబు గత కార్యక్రమాల సమీక్షను ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో వేదికపై ఆశీనులైన వారు కె సందీప్, యు.నాగరాజు, మధు రెడ్డీ ఉన్నారు.

# అప్పన్న స్వామిని దర్శించుకున్న..

## ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి నక్క ఆనందకుమార్ మరియు ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, బేడమండపం ప్రదక్షణం చేశారు. అంతరాలయంలో పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి రూ.లక్షలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద శాశ్వత పథకానికి విశాఖపట్నం, అక్కయ్యపాలెంకు చెందిన ఎన్ నాగేశ్వర రావు రూ. లక్షలు చెక్కు రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనందకుమార్ కి అందజేశారు. వారికి ఏఈఓ ఆనందకుమార్ మరియు ప్రోటోకాల్ సూర్యనారాయణ స్వామివారి దర్శనం, శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

# వాముగడ్డ గ్రామంలో ముగ్గురు నవజాత శిశువులు మృతి.

**వరుస శిశు మరణాలతో బెంబేలెత్తుతున్న గ్రామస్తులు.**

**చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందకపోవడమే మృతికి కారణమని తల్లిదండ్రులు ఆరోపణ.**

**గ్రామస్థాయి ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు వృధా...?**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 19:** -మండలంలోని ఒకే గ్రామంలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందిన సంఘటన మండలంలోని చోటుచేసుకుంది. తల్లిదండ్రులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.

లోచలి రాజేష్, హేమలత, సాగిన రాజబాబు, చెల్లయమ్మ, పొత్తూరు రాజబాబు కృష్ణవేణి అందించిన వివరాల ప్రకారం మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని వాము గడ్డ కొత్తూరు గ్రామంలో వారం వ్యవధిలో ఒకే గ్రామంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వారంలో ముగ్గురు తల్లులకు కడుపు కోతగా మిగలడంతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. చిన్నపిల్లలకు చిన్నపాటి జ్వరం సంభవించిన వెంటనే చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం తీసుకువెళ్లగా వైద్యాధికారులు వైద్య సేవలు అందించలేదని, చిన్నారులకు టానికులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించట్లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. గ్రామస్థాయి ఆరోగ్యశాఖ సిబ్బంది శిశు మరణాలు జరగకుండా శిశువుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రులకు శిశువులను తరలిస్తే మెరుగైన వైద్యం అందించకుండా, టానికులు ఇచ్చి ఇంటికి పంపిస్తున్నారని, దీంతో గత్యంతరం లేక గిరిజనులు ఆకుపసర్లు మందులు చిన్నారులకు ఉపయోగించి పరిస్థితి విషమించేసరికి మరోసారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దుస్థితి దాపురిస్తుందని వారు ఆరోపించారు. మృతి చెందిన చిన్నారులకు రెండు మాటలు చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, అక్కడ వైద్యాధికారులు సక్రమంగా వైద్య సేవలు అందించకపోవడం కారణంగానే చిన్నారులను విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో మృతి చెందడం జరిగిందన్నారు. మన్య ప్రాంతంలో చలి తీవ్రత కారణంగా చిన్నారులకు ఊపిరితిత్తులలో చీము చేరి రక్తము సరఫరా కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని, ఆక్సిజన్ సదుపాయం ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు అందుబాటులోకి తీసుకురావాలని, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని మృతుల కుటుంబీకులు డిమాండ్ చేశారు.









# శ్రీ లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్న..

## సుప్రీం కోర్ట్ రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఠాగూర్





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని సుప్రీం కోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి రిటైర్డ్ జస్టీస్ టిఎస్ ఠాగూర్ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి నక్క ఆనందకుమార్ మరియు పర్యవేక్షకులు త్రిమూర్తులు మరియు ప్రోటోకాల్ సూర్యనారాయణ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

# సింహాద్రినాధుని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి కె శ్రీనివాసరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి నక్క ఆనందకుమార్ మరియు రమణమూర్తి, ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, బేడమండపం ప్రదక్షణం చేశారు. అంతరాలయంలో పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

## ఎడిటర్ వ్యూ

# టీడీపీ పక్కా వ్యూహం : డిప్యూటీ సీఎం అంటే లోకేష్ బాబే !

టీడీపీ కూటమిలో చంద్రబాబు సీఎం. ఆయనే ప్రభుత్వ అధినేత అయితే రెండవ ప్లేస్ ఎవరిది అన్న దాని మీద కొంతకాలంగా అంతర్గతంగా చర్చగా సాగుతూ వస్తోంది. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ ఉన్నారు కాబట్టి ఆయన సెకండ్ ప్లేస్ లో ఉంటారు అని అనుకోవడం సహజం. దానికి తగినట్లుగానే బాబు తరువాత అత్యంత గౌరవం ప్రోటోకాల్ వంటివి పవన్ కి దక్కుతోంది. ఆయన ఎక్కడికి వెళ్ళినా డీసీఎం హోదాలో అధికార మర్యాదలు దక్కుతున్నాయి. ఇదిలా ఉంటే టీడీపీలో కీలకంగా ఉంటూ ప్రభుత్వంలో కూడా తన ప్రాధాన్యతను చాటుకుంటూ వస్తున్న నారా లోకేష్ కదా బాబుకు అసలైన వారసుడు అన్నది తమ్ముళ్ల మాటగా ఉంది. బాబు తరువాత వినిపించాల్సింది లోకేష్ బాబు పేరు కదా అని కూడా వారిలో గట్టిగా ఉంది.ఇక చూసుకుంటే కనుక పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో జోరు చేస్తున్నారు. దాంతో తమ్ముళ్లలో కూడా కొత్త రకం సందేహాలు వస్తున్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. అందుకే లోకేష్ బాబుని డిప్యూటీ సీఎం గా చేయండి అని డిమాండ్ వస్తోంది. ఇది మెల్లగానే వస్తూ ఇపుడు పీక్స్ కి చేరుతోంది అని అంటున్నారు. లోకేష్ డిప్యూటీ సీఎం అంటూ ఆల్మోస్ట్ తమ్ముళ్ళు ఫిక్స్ అయిపోయారు.

ఆయనే మా డిప్యూటీ సీఎం అని కూడా బాహాటంగానే చెబుతున్నారు. నిన్నటికి నిన్న కడపకు చెందిన టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ అయిన శ్రీనివాస్ రెడ్డి లోకేష్ బాబుని డిప్యూటీ సీఎం గా చేయమని సభా ముఖ్యంగానే చంద్రబాబుని ఆయన సమక్షంలోనే కోరారు.ఇక దానికి మద్దతు అన్నట్లుగా సీనియర్ మోస్ట్ లీడర్ టీడీపీలో అనేక సార్లు మంత్రిగా ఉన్న నేత అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా అందుకున్నారు. శ్రీనివాసరెడ్డి అన్నదాంట్లో తప్పేమీ లేదని ఆయన ఫపోర్టు ఇచ్చారు. లోకేష్ బాబు వైసీపీ హయాంలో ఎదురొడ్డి పోరాడారు, యువగళం పేరుతో ఏపీ అంతటా తిరిగారు. ఆయన నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నారు దాంతో లోకేష్ బాబు డిప్యూటీ సీఎం కావాల్సిందే అని అంటున్నారు.ోకేష్ బాబు నాయకత్వ పటిమను చూసి టీడీపీ శ్రేణులతో పాటు ఏపీ జనాలు మొత్తం జై కొట్టారని ఆయన గుర్తు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా అన్ని అర్హతలు ఉన్న లోకేష్ పేరుని డిప్యూటీ సీఈం గా పరిశీలించాలని ఆయన తెలుగుదేశం అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇలా టీడీపీలో సీనియర్ నేతలు అంతా వరసగా డిప్యూటీ సీఎం గా లోకేష్ కి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చూడబోతే ఇది ఒక పెద్ద ఉద్యమంగా మారనుందా అన్న చర్చ కూడా సాగుతోంది. నిజానికి టీడీపీలో బాబు తరువాత లోకేష్ ఉంటారు. అందులో డౌటే లేదు. కానీ కూటమి ప్రభుత్వం కావడంతో బాబు తరువాత పవన్ ఎలివేట్ అవుతున్నారు.అది సహజంగా టీడీపీ శ్రేణులకు అంతనా నచ్చడం లేదు అని అంటున్నారుఅందుకే మా లోకేష్ డిప్యూటీ సీఎం కాబోయే సీఎం అని అంటున్నారు. దాంతో లోకేష్ కి ప్రమోషన్ ఇవ్వాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఒక విధంగా ఇది టీడీపీ మైండ్ గేం గానూ అంటున్న వారు ఉన్నారు. నిజానికి ఈ తరహా డిమాండ్ ని మొదట చేసింది మహాసేన రాజేష్. ఆయన లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయమని కోరారు ఆ మీదట ఇపుడు వరసబెట్టి డిమాండ్లు వచ్చిపడుతున్నాయి.పీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి అయింది. చూస్తే కనుక చంద్రబాబు తరువాత పవన్ అన్నది మెల్లగా జనంలోకి పోతోంది. లోకేష్ ఎక్కడా పెద్దగా ఎలివేట్ కావడం లేదు అన్నది కూడా ఉంది. దాంతోనే ఒక్కసారిగా ఈ డిమాండ్ వచ్చింది అని అంటున్నారు.లోకేష్ డిప్యూటీ సీఎం చేయాలన్న డిమాండ్ ఇపుడు టీడీపీ తీసుకుని రావడం వెనక పక్కా వ్యూహం ఉంది అని అంటున్నారు. అధికారం ఇంకా చేతిలో నాలుగున్నరేళ్ళ పాటు ఉంది. దాంతో ఇపుడే లోకేష్ ని డిప్యూటీగా చేస్తే కూటమి పక్షాలు కూడా ఎవరూ మాట్లాడేది ఉండదని అంటున్నారు. ఒక వేళ ఏమైనా ఇబ్బందులు ఉన్నా సర్దుకునేందుకు చాలా సమయం ఉంది అని అంటున్నారు. అందుకే ఈ డిమాండ్ తెర మీదకు వచ్చింది అని అంటున్నారు. సో టీడీపీ పక్కా వ్యూహంలోనే లోకేష్ ఉప ముఖ్యమంత్రిగా తెర మీదకు వస్తున్నారు అని భావించాల్సి ఉంటుంది.

# అమిత్ షా పనితీరు చూస్తే కొన్నిసార్లు అసూయ కలుగుతుంది

- 2 పేజి తరువాయి

"భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్నిసార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు" అని వివరించారు.

ఇక, గత ఎన్నికల్లో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో ఏపీలో ఘనవిజయం సాధించామని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ అప్పు రూ.10 లక్షల కోట్లు ఉందన్నారు. ఎన్నికల సమయానికే ఏపీ వెంటిలేటర్ పై ఉందని అన్నారు. కేంద్రం ఆక్సిజన్ అందించడంతో ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడిందని, అందుకు కేంద్రం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. అయితే, ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడినా, ఇంకా పేషెంట్ గానే ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేంద్రం మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతుతో 2027 ఏప్రిల్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇక, తీవ్ర ఒడిదుడుకుల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీతో ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారని చంద్రబాబు కొనియాడారు. ఇటీవల విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలని ఆకాంక్షించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాని మోదీ కలను సాకారం చేసేందుకు అందరం కృషి చేస్తున్నామని, ఏపీలోనూ విజన్-2047 లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు.

# నారా లోకేశ్ ఎందుకు డిప్యూటీ సీఎం కాకూడదు?: పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

- 2 పేజి తరువాయి

వినిపిస్తున్నాయి. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇప్పటికే బాహాటంగా తమ గళాన్ని వినిపించారు. ఎన్నో అవమానాలు, సవాళ్లు ఎదుర్కొని పార్టీ కోసం ఎంతో కష్టపడిన నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేస్తే తప్పేంటని వారు ప్రశ్నించారు. తాజాగా, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నారా లోకేశ్ కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని స్పష్టం చేశారు. నారా లోకేశ్ టీడీపీ సభ్యత్వాల సంఖ్యను ఒక కోటి దాటించి చరిత్ర సృష్టించారని, అంతకుముందు, ఇక టీడీపీ పనైపోయిందన్న వారికి యువగళంతో దీటైన సమాధానం చెప్పారని వర్మ వివరించారు.

పార్టీ కార్యకర్తల మనోభావాలకు విలువ ఇవ్వాలని, ఈ విషయంలో కొన్ని మీడియా చానళ్లు, సోషల్ మీడియా తప్పుగా ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. "లోకేశ్ కష్టానికి తగిన ప్రతిఫలం ఉండాలని టీడీపీ శ్రేణులు అడుగుతున్నాయి... దారుణంగా ఓడిపోయిన జగన్ భవిష్యత్తు ఏంటో తెలియక కొట్టుమిట్టాడుతుంటే అతడ్ని కూడా సీఎం సీఎం అంటున్నారు... అది వాళ్ల పార్టీలో అభిప్రాయం. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను జనసేన క్యాడర్ సీఎం సీఎం అంటోంది... చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయనను కూడా సీఎం సీఎం అనేవారు... యువగళంలో లోకేశ్ ను కూడా సీఎం సీఎం అనేవారు... కార్యకర్తల మనోభావాలను గౌరవించడంలో తప్పులేదు. అలాంటప్పుడు, కార్యకర్తలకు ధైర్యాన్ని ఇస్తున్న నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలనడంలో తప్పేముంది?" అని వర్మ ప్రశ్నించారు. ఇది తాను చెబుతున్న మాట కాదని, టీడీపీలో కార్యకర్తలందరూ ఇదే కోరుకుంటున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం కావడానికి లోకేశ్ కు ఏం తక్కువ? పార్టీ పట్ల ఆయన నిజాయతీని, నిబద్ధతను ఎవరూ శంకించలేరు అని వర్మ పేర్కొన్నారు. ఇవాళ నారా లోకేశ్ తెలుగుదేశం పార్టీక వెన్నెముకగా ఉన్నారని కొనియాడారు. అయితే, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే ఏ నిర్ణయం అయినా తాము శిరసావహిస్తామని వర్మ స్పష్టం చేశారు.

# ట్రెండింగ్... లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు దేవుని ఆగ్రహ ఫలితమా?



సుమారు రెండు వారాలుగా అగ్రరాజ్యం అమెరికాలోనే అత్యంత ఖరీదైన భవనాలు, ధనవంతులు ఉండే ప్రాంతంగా చెప్పే లాస్ ఏంజెలెస్ ను కార్చిచ్చు దహించివేస్తోంది. అగ్నిమాపక సిబ్బంది అలుపెరగకుండా అహర్నిశలూ విశ్వప్రయత్నాలు చేస్తూన్నా.. వేగంగా వీస్తున్న గాలుల నుంచి ప్రతికూలత ఏర్పడుతుందని అంటున్నారు. ఈ సమయంలో ప్రస్తుతం 'లాస్ ఏంజెలెస్ పరిస్థితికి దేవుని ఆగ్రహమే కారణం!' అనే చర్చ తెరపైకి వచ్చింది.

అవును... దేవుడు ఉన్నాడా..? ఈ సృష్టిని దేవుడే సృష్టించాడా..? ఆయన మనిషి జీవించడం కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రకృతినే.. అతడు గాడి తప్పితే దండించడానికి ఆయుధంగానూ ఉపయోగిస్తాడా..? తాజాగా లాస్ ఏంజెలెస్ లో జరుగుతున్న దమనకాండ దేవుని ఆగ్రహ ఫలితమేనా..? దేవుడు ఆశీర్వదించిన దేశంగా చెప్పుకునే అమెరికాలో దేవునిపై కొంతమంది చేసిన వ్యాఖ్యల ఫలితమే ఈ పరిస్థితా..? అనే ప్రశ్నలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి.ఈ శతాబ్ధ కాలంలో అమెరికా ఎన్నో కార్చిచ్చులను చూసింది! అటవీ ప్రాంతంలో మంటలు మొదలవ్వడం.. అవి తీవ్రమైన గాలుల ఫలితంగా తీవ్రరూపం దాల్చడం.. ఈ సమయంలో రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది విమానాలు, హెలీకాప్టర్ల సహాయం కూడా తీసుకుని వాటిని అదుపుచేయడం. దాదాపు ప్రతీ ఏటా ఏదో ఒక మూల జరుగుతుండే విషయమే! అయితే... తాజా కార్చిచ్చు అందుకు పూర్తీ భిన్నంగా ఉందనే చర్చా నడుస్తుంది.ఈ సందర్భంగా... బైబిల్ లో సొదోమ, గొమొర్రా అనే రెండు నగరాలను గుర్తు చేసుకుంటుంది క్రైస్తవ సమాజం. నాడు ఆ రెండు నగరాల్లోని ప్రజలు తీవ్రస్థాయిలో అదుపుతప్పడంతో దేవుని ఉగ్రతకు గురికావాల్సి వచ్చిందని.. వాటిని అగ్ని, గంధకాలతో దేవుడు దహించివేశాడని.. ఇప్పుడు లాజ్ ఏంజెలెస్ లో జరుగుతున్నదీ అదే తరహా పరిస్థితిలా కనిపిస్తుందనే చర్చ క్రైస్తవ సమాజంలో జరుగుతుంది.

ఈ తరహా చర్చ తెరపైకి రావడానికి ఓ బలమైన కారణం ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా... ఇటీవల హాలీవుడ్ లో సినిమాలకు సంబంధించి ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రపంచంలోని చాలా మంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అయితే.. ఈ కార్యక్రమంలో యాంకర్ గా వ్యవహరిస్తున్న వ్యక్తి మాట్లాడుతూ.. తమది దేవుడు లేని నగరం అని, దేవుడు లేని స్వర్గమని, తమ నగరానికి దేవుని అవసరం లేదని అన్నారని తెలుస్తోంది.

అయితే... సదరు యాంకర్ అలా మాట్లాడిన రెండు రోజుల్లోపే కార్చిచ్చు మొదలవ్వడం, అత్యంత ధనిక నగరం, అందమైన నగరంగా చెప్పుకునే లాస్ ఏంజెలెస్ కాలి బూడిదైపోవడం జరిగిపోయిందని అంటున్నారు. ఈ కార్చిచ్చు వల్ల సుమారు 12,000 కుపైగా నిర్మాణాలు బూడిదవ్వగా.. కొన్ని వేల ఎకరాలు నాశనం అయ్యాయి. ఇక సుమారు రూ.12 నుంచి 15 లక్షల కోట్ల ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఇదే సమయంలో తాజా స్థితిని, నగరం మొత్తం కార్చిచ్చు వల్ల ధ్వంసమైన పరిస్థితిని గమనించిన నిపుణులు... ఈ నగరం తేరుకుని, ఉన్నంతలో పూర్వ వైభవం సంతరించుకుని, ఇక్కడి ప్రజలు నాటి రోజులు చూడటానికి కనీసం దశాబ్ధ కాలం పడుతుందని అంచనా వేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలోనే సొదోమ, గొమొర్రా పట్టణాలను గుర్తు చేసుకుంటుంది క్రైస్తవ సమాజం అని అంటున్నారు.ఏది ఏమైనా... దేవుడు ఉన్నాడా.. లేడా.. అనేది పెద్ద చర్చ! సరైన ముగింపుకు చాలా మంది రాలేని చర్చ అని అంటారు! అందుకు వారి అహం కొంత అడ్డొస్తే... అర్ధజ్ఞానానికీ, అజ్ఞానానికీ కొట్టిమిట్లాడుతూ తాము జ్ఞానులమని భ్రమపడే తత్వం మరో కొంత కారణం అయ్యి ఉండొచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా... లాస్ ఏంజెలెస్ త్వరగా బయటపడాలని, వేగంగా కోలుకోవాలని కోరుకుందామ్!!

# నా కుమారుడికి మరణశిక్షే సరైనది: ఆర్జీ కర్ ఘటన దోషి సంజయ్ రాయ్ తల్లి

- 2 పేజి తరువాయి

అతడికి న్యాయస్థానం రేపు (జనవరి 20) శిక్ష ఖరారు చేయనుంది. ఈ నేపథ్యంలో, సంజయ్ రాయ్ తల్లి స్పందించారు. తన కుమారుడికి మరణశిక్ష విధించడమే సరైన చర్య అని వ్యాఖ్యానించారు. తనకు ముగ్గురు కుమార్తెలు కూడా ఉన్నారని, ఆ ట్రైనీ డాక్టర్ పట్ల తన కుమారుడు ప్రవర్తించిన తీరును ఓ తల్లిగా ఎప్పటికీ క్షమించలేనని అన్నారు. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఆ తల్లి పడే వేదనను ఓ స్త్రీగా తాను అర్థం చేసుకోగలనని అన్నారు. మరణించిన ఆ జూనియర్ డాక్టర్ ను కూడా తన కుమార్తెలాగే భావిస్తానని పేర్కొన్నారు. సంజయ్ కి మరణశిక్ష విధించినా తాము ఎలాంటి అభ్యంతరం చెప్పబోమని, కాకపోతే, కొడుకు చనిపోయినందుకు కన్నీళ్లు పెడతానేమో అని వ్యాఖ్యానించారు.

# ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**పెన్ పవర్ డెస్క్:**కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.

# లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న సోమిరెడ్డి

- 2 పేజి తరువాయి

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామరాజు ఈ ప్రతిపాదనను సమర్థించారు. తాజాగా మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా ఇదే డిమాండ్ వినిపించారు. ఉపముఖ్యమంత్రి పదవికి నారా లోకేశ్ వందశాతం అర్హుడని చెప్పారు. ఈమేరకు ఆదివారం సోమిరెడ్డి ట్వీట్ చేశారు. రాజకీయంగా లోకేశ్ ఎన్నో డక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. యువగళం పాదయాత్రతో తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నారని తెలిపారు. లోకేశ్ బాబు పోరాటపటిమను చూసి టీడీపీ కేడర్ తో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కూడా ఆయన నాయకత్వానికి జైకొట్టిందని చెప్పారు. అన్ని అర్హతలు ఉన్న నారా లోకేశ్ పేరును ఏపీ డిప్యూటీ సీఎం పదవికి పరిశీలించాలంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టీడీపీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

# ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్

- 2 పేజి తరువాయి

అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుందని అన్నారు. "దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి. మన దేశంలో వచ్చిన విపత్తులతో పాటు 2011లో జపాన్, 2015లో నేపాల్, 2023లో టర్కీలో విపత్తులు వచ్చిన సమయంలో మన ఎన్డీఆర్ఎఫ్ నే సేవలందించింది. 2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశాను. ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. 2014లో ఆనాటి రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాన చేశారు. ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కు 50 ఎకరాలు, ఎన్ఐడీఎం ప్రాంగణం నిర్మాణానికి 10 ఎకరాల భూమి ఇచ్చాం. రెండూ పూర్తయి నేడు హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది" అని అన్నారు.

# గంభీర్ చెప్పినా అడ్డంగా తలూపాడు..
# శాంసన్‌ను కాదన్న రోహిత్..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన మిశ్రమ జట్టును సెలక్షన్ ప్యానెల్ ఎంపిక చేసింది. ఈ జట్టులో దారుణంగా విఫలమవుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ సహా విరాట్ కోహ్లీ, శుభమన్ గిల్‌లకు చోటు కల్పించిన సెలెక్టర్లు.. అవసరమైన వారిని విస్మరించారు. ఇదే విమర్శలకు తావిస్తోంది.

జట్టు ఎంపిక ఎలా ఉన్నప్పటికీ, కొంత మంది ప్లేయర్స్ ఎంపిక విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య అభిప్రాయభేదాలు వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. జాతీయ మీడియా ప్రచురించిన ఓ కథనం ప్రకారం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, రోహిత్ ల మధ్య ఇద్దరి ఎంపికపై విభేదాలు తలెత్తినట్లు పేర్కొంది. హార్దిక్ పాండ్యకు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించాలని కోచ్ గంభీర్ ప్రతిపాదించగా.. ఆ అభ్యర్థనను అగార్కర్, రోహిత్ ఇద్దరూ తిరస్కరించారని సమాచారం. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మాన్ గిల్ పేరు సూచించారట.

%నూశ్రీంశీ =ముం% : జట్టులో రోహిత్ కూడా అనర్హుడే.. నన్ను సెలెక్టర్‌ని చేయండి

**పంత్ జట్టులో ఉండాల్సిందే..**

ఇక వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ను జట్టులోకి తీసుకుందామని గంభీర్ కోరగా.. రోహిత్ అడ్డంగా తలూపాడట. సెలెక్టర్లు సైతం రిషబ్ పంత్ పక్షాన ఉండటంతో గంభీర్ మద్దతు పొందలేకపోయాడని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి పంత్ తో పోలిస్తే సంజూ శాంసన్ కే జట్టులో చోటు దక్కాలి. కానీ, అతని చర్యలే జట్టుకు దూరం చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి సిరీస్‌లు లేని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని బీసీసీఐ చెప్పినా.. శాంసన్ పట్టించుకోలేదు. ఇటీవల ముగిసిన వన్డే టోర్నీ విజయ్ హాజారే ట్రోఫీకి డుమ్మా కొట్టాడు. ఇది సెలెక్టర్లకు ఆగ్రహాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది.

ఇక పంత్ గత రెండేళ్లలో ఒకే ఒక వన్డే ఆడాడు. రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్.. దాని నుంచి కోలుకోవడానికే ఎడదన్నర పాటు జాతీయ అకాడమీకి పరిమితమయ్యాడు. అనంతరం గాయాల నుంచి కోలుకున్నాక శ్రీలంకతో ఓ వన్డే ఆడాడు. కానీ, అంతకు ముందు పర్ఫార్మెన్స్ పరిగణనలోకి తీసుకొని పంత్ కు ఓటేశారు..సెలెక్టర్లు.

# అండర్-19 వరల్డ్ కప్: అదరగొట్టిన భారత అమ్మాయిలు

**మలేసియాలో అండర్-19 అమ్మాయిల టీ20 వరల్డ్ కప్**

**కౌలాలంపూర్ లో భారత్ వర్సెస్ వెస్టిండీస్**

**9 వికెట్లతో నెగ్గిన టీమిండియా అమ్మాయిలు**

**హైదరాబాద్ పెన్ పవర్:** మలేసియాలో జరుగుతున్న ఐసీసీ అండర్-19 అమ్మాయిల టీ20 వరల్డ్ కప్ లో భారత్ అదరగొట్టింది. కౌలాలంపూర్ లో ఇవాళ వెస్టిండీస్ తో జరిగిన పోరులో టీమిండియా అమ్మాయిలు 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించారు.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో, తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో పరుణికా సిసోడియా 3, వీజే జోషిత 2, ఆయుషి శుక్లా 2 వికెట్లతో రాణించారు.

అనంతరం, 45 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా అమ్మాయిలు అలవోకగా ఛేదించారు. కేవలం 4.2 ఓవర్లలోనే 1 వికెట్ నష్టానికి 47 పరుగులు చేసి విజయం అందుకున్నారు. ఓపెనర్ గా దిగిన తెలుగమ్మాయి గొంగడి త్రిష 4 పరుగులకే అవుటైనా... మరో ఓపెనర్ కమలిని 16, సనికా చల్కే 18 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు.



# 2023 వరల్డ్ కప్‌లో ఇరగదీశారు..
# ఛాంపియన్స్ ట్రోఫీకి సెలెక్ట్ కాలేక పోయారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీకి స్క్వాడ్ ను అనౌన్స్ చేసింది టీమిండియా. 2025 ఫిబ్రవరీ 19 న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫికి టీమ్ అనౌన్స్ చేయడంతో ప్లేయర్ల కూర్పు ఎలా ఉందనే చర్చలు మొదలయ్యాయి. అయితే 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్ టీమ్ లో ఉన్న చాలా మంది ప్లేయర్లు ప్రస్తుత స్క్వాడ్ లో ఉన్నారు. 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్ టీమ్ లో ఉన్న ప్లేయర్లు ప్రస్తుత స్క్వాడ్ లో కొందరికి అవకాశం దక్కలేదు. నలుగురు ప్లేయర్లు ఈ లిస్టులో చోటు దక్కించుకోలేదు. అందులో టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాంత్ కిషన్, ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్, పేసరర్ మొహమ్మద్ సిరాజ్ లకు ప్రస్తుత స్క్వాడ్ లో స్థానం దక్కలేదు. అయితే 2023 వరల్డ్ కప్ లో ఆడిన యశశ్వీ జైస్వాల్, రిశభ్ పంత్, వాషింగ్టన్ సుందర్, అర్శ్‌దీప్‌సింగ్ లకు ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీ లో ప్లేస్ దక్కింది.

# గోల్డెన్ డిలైట్‌లో అషు రెడ్డి మెరుపులు



**ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం**

సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడూ కొత్త లుక్‌లతో మెరిసిపోతున్న ఆషు రెడ్డి తన అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో గ్లామర్ పిక్స్ షేర్ చేయడంలో ముందుండే ఆషు, ఇప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. "గోల్డెన్ డిలైట్" క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలో ఆమె వేసిన అద్భుతమైన గోల్డెన్ ప్రింటెడ్ బాడీ ఫిట్ డ్రెస్, దీనికి జతగా ధరించిన స్టైలిష్ డెనిమ్ జాకెట్ ఆమెకు మరింత గ్లామర్ ని తీసుకువచ్చింది.ఆమె వైభవంగా మెరిసే హావభావాలు, ఆడిట్యూడ్ నెటిజన్ల మనసులను బాగా ఆకట్టుకున్నాయి. ఆషు రెడ్డి గతంలో జూనియర్ సమంతగా గుర్తింపు తెచ్చుకుని, తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇటీవల ఆమె ఈ ఇమేజ్‌కు దూరంగా వెళ్లి తనకంటూ ప్రత్యేకమైన స్టైల్ స్టేట్మెంట్‌ను క్రియేట్ చేసుకుంటోంది. ఈ ట్రాన్సిషన్‌లో ఆమె లుక్, ప్రెజెన్స్ మరింత ఇంప్రెసివ్‌గా మారాయి."హ్యాపీ సోల్స్ ఆర్ ద ప్రెట్టీయెస్ట్" అనే క్యాప్షన్ కూడా ఆమె కాన్ఫిడెన్స్‌ను ప్రతిబింబిస్తోంది. ఫిట్‌నెస్ మీద దృష్టి పెట్టిన తర్వాత ఆమె గ్లామర్ లుక్ మరింత అందంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ తాజా ఫోటోలు అభిమానులకు మాత్రమే కాకుండా, నెటిజన్లకు కూడా ఫుల్ టాక్ ఆఫ్ ద టౌన్ అయ్యాయి. ఆషు రెడ్డి ధరించిన గోల్డెన్ ప్రింటెడ్ డ్రస్ ఆమె అందాన్ని హైలైట్ చేస్తూ ప్రత్యేకమైన లుక్ ఇస్తోంది.ఆమె తన లుక్‌తోనే కాకుండా ఫోటోకి ఇచ్చిన క్యాప్షన్‌తో కూడా ప్రత్యేకమైన మెసేజ్‌ని అందించింది. నేనే ఒక స్టైల్ అంటూ గతంలో చెప్పినట్లు, ఈ లుక్ ఆమె వ్యక్తిత్వానికి, ఆత్మవిశ్వాసానికి తార్కాణంగా నిలిచింది. ఆషు రెడ్డి సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌ను కేవలం గ్లామర్ షోతోనే కాదు, కాన్ఫిడెంట్ లుక్‌లు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ద్వారా కూడా అట్రాక్ట్ చేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న డ్రస్ ఫ్యాషన్‌కి హై గ్లామర్ టచ్‌తో మోడ్రన్ ట్రెండ్‌ని మిళితం చేసినట్లు కనిపిస్తోంది. ఇలాంటి యూనిక్ లుక్‌లు ఆమెను సోషల్ మీడియాలో మరింత ప్రత్యేకంగా నిలిపాయి.





**ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com